RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 61 | మంగళవారం, ఏప్రిల్ 2, 2024 | పేజీలు : 4

## రికార్డు స్థాయికి చేరిన బంగారం

న్యూఢిల్లీ: బంగారం ధర మళ్లీ పెరిగి సరికొత్త గరిష్ఠాలకు చేరుకుంది. బులియన్ మార్కెట్ లో 10 గ్రాముల బంగారం (24 క్యారెట్లు) ధర సోమవారం సాయంత్రం కల్లా రూ. 70978(పన్నుతో కలిపి) చేరుకుంది. అంతకు ముందు రోజు వేయి రూపాయలకు పైగానే పెరిగింది. అంతర్జాతీయంగా బంగారం ధర పెరుగుతుండడంతో దేశీయంగా కూడా బంగారం ధర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్ లో ఔన్స్(31.10 గ్రాముల) 2265.73 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ధర కిలో వెండి ధర కూడా రూ. 1120 మేరకు పెరిగి రూ. 78570కి చేరింది.



# తీహార్ జైలుకు కేజ్రీవాల్..

ఢిల్లీ: లిక్కర్ స్కామ్ కేసులో సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ నెల 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం ఉదయం తీర్పు వెలువరించింది. ప్రస్తుతం లిక్కర్ స్కామ్ కేసులో కేజ్రీవాల్ ఇడి కస్టడీలో ఉన్నాడు. ఇడి కస్టడీ ముగియడంతో ఆయనను బిహార్ జైలుకు తరలించనున్నారు. మార్చి 22న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆమ్ ఆద్మీపార్టీ నేత, సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. క్లుప్త విచారణ తర్వాత, న్యాయమూర్తి కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీకి పంపారు. నిందితుడు కస్టడీలో ఉన్నప్పుడు అతను ధరించే ప్రత్యేక ఆహారం, మందులు, పుస్తకాలు మరియు మతపరమైన లాకెట్‌ను అందించాలని దరఖాస్తును కూడా తరలించాడు. అంతకుముందు మరో ఏడు రోజుల పాటు ముఖ్యమంత్రిని కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థ కోరింది. అయితే, వాదనలు విన్న తర్వాత, కోర్టు సుప్రీం యొక్క ఇడి రిమాండ్‌ను ఏప్రిల్ 1 వరకు నాలుగు రోజుల పాటు పొడిగించింది, ప్రత్యేకించి ఇడి యొక్క సమర్పణలను దృష్టిలో ఉంచుకుని అతని తదుపరి కస్టడీ విచారణను అనుమతించడానికి "తగినంత కారణాలు" ఉన్నాయని గమనించారు. దర్యాప్తులో ఇప్పటివరకు సేకరించిన విషయాలు మరియు నమోదు చేసిన వాంగ్మూలాలను అతను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని దర్యాప్తు సంస్థ సమర్పించింది. నిందితులను తదుపరి విచారణ, ఎన్‌కౌంటర్ తదితరాలు ఎలాంటి ఆలస్యం లేకుండా జరిగేలా చూడాలని విచారణ అధికారిని కోర్టు ఆదేశించింది. సీఎం కేజ్రీవాల్ తన భార్య, కుమార్తె, పీఏ, న్యాయవాదులతో సహా ఆయన కుటుంబ సభ్యులను కలిసేందుకు న్యాయమూర్తి బవేజా అనుమతించారు. అంతేకాకుండా, సీసీటీవీ కవరేజీ ఉన్న ప్రదేశంలో మరియు ఫుటేజీని భద్రపరచడం కోసం విచారణ నిర్వహించాలని కోర్టు ఏజెన్సీని ఆదేశించింది. సిఎం కేజ్రీవాల్‌కు అవసరమైన మందులను అందించాలని మరియు అతని కస్టడీ కాలంలో చట్ట ప్రకారం అతనికి వైద్య పరీక్షలు చేయించాలని కూడా ఇడి ని కోరింది. మార్చి 21న ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో సీఎం కేజ్రీవాల్‌ను రెండు గంటలకు పైగా విచారించిన తర్వాత ఈడీ అరెస్ట్ చేసింది. ఢిల్లీ ప్రభుత్వంలోని ఇతర మంత్రులు, ఆప్ నేతలు, ఇతర వ్యక్తులతో కుమ్మక్కైన ఎక్సైజ్ కుంభకోణంలో సిఎం కేజ్రీవాల్‌ను "కింగ్‌పిన్ మరియు కీలక కుట్రదారు" అని ఇడి అభివర్ణించింది.

## కెసిఆర్ పై భట్టి విక్రమార్క...

# ఫైర్



న్యూఢిల్లీ: సూర్యపేటలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన కామెంట్స్ పై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి వారి నేతలు భారీగా కాంగ్రెస్ లోకి చేరుతుంటే తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవ చేశారు. కెసిఆర్ మాటల్లో వాస్తవం లేదన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇంతలా దిగజారుతారా? కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నించడంపై మండిపడ్డారు. మైక్ సమస్యలు వస్తే %ౌా%కరెంటు కోతలంటూ అబద్ధాలు మాట్లాడతారా? అని ప్రశ్నించారు. 'బొగ్గు లభించే ప్రాంతానికి 350 కిమీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని, దీని వల్ల బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చవుతుంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్త ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపిసి మంజూరయింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ప్లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ కమీషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ చేపట్టారు' అని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు.

కేసీఆర్ మాటల్లో కొంచెం కూడా వాస్తవం లేదని, కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇంతలా అబద్ధాలు చెబుతారా? ఇలా దిగజారుతారా? ఆయన మాట్లాడుతుంటే మైక్ సమస్య వస్తే కరెంట్ కోతలని అబద్ధాలు మాట్లాడారని అన్నారు.

బీఆర్ఎస్ నేతలు చాలామంది కాంగ్రెస్‌లో చేరడాన్ని ఆయన తట్టుకోలేక పోతున్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ తాను కట్టిన ఇంటిని తానే తగులబెట్టి పోయారని విమర్శించారు. కేసీఆర్ ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు చేశారని ఆరోపించారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కిలో మీటర్ల దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ ఉందని, దూరంగా ఉండటం వల్ల థర్మల్ పవర్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చవుతోందన్నారు.

## కాంగ్రెస్ 10వ జాబిత విడుదల...

# వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య

**హైదరాబాద్ ఏప్రిల్, 1 :** ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కడియం శ్రీహరి, ఆయన కుమార్తె కావ్య ఆదివారం (మార్చి 31) కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించినా.. పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ నేతలు, కేసీ వేణుగోపాల్, తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం బోర్డు సోమవారం రాత్రి ఈ నిర్ణయాన్ని ప్రకటించింది. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే 9 అభ్యర్థుల జాబితాలను విడుదల చేయగా, ఇద్దరు అభ్యర్థులతో 10వ జాబితాను తాజాగా ప్రకటించింది. మహారాష్ట్రలోని అకోలా నుంచి అభ్యర్థిగా డాక్టర్ అభయ్ కాశీనాథ్ పాటిల్‌ను కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఎమ్మెల్యే ఇచ్చింది నేనే... ఓడగొట్టేది నేనే

# కడియంపై ఎర్రబెల్లి శపథం

హైదరాబాద్ : బీఆర్ఎస్‌ను వీడిన స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫైర్ అయ్యారు. టిడిపి ఉన్న సమయంలో కడియం శ్రీహరికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటానికి ఎన్టీఆర్‌కు ఇష్టం లేకపోయినా బ్రతిమిలాడి ఇప్పించానని వెల్లడించారు.. అలాగే బిఆర్ఎస్ లో చేరిన సమయంలో కూడా తానే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చేలా చేశానని అన్నారు. మంత్రి పదవి వచ్చేలా చేసింది కూడా తానేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో శ్రీహరికి ఏం తక్కువ చేయలేదంటూ, డిప్యూటీ సీఎంగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశాలు ఇచ్చింది పార్టీయేనని పేర్కొన్నారు. ఎన్నో అవకాశాలు కల్పించిన తల్లి లాంటి పార్టీకి బిడ్డ కోసం తీవ్ర ద్రోహం చేశారని మండిపడ్డారు. కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండాల్సింది పోయి స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్‌లో చేరడం ఆయన వక్రబుద్ధికి నిదర్శనమన్నారు. ప్రతి ఎన్నికల్లో కడియం గెలుపునకు కృషి చేశానని, వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరి ఓటమే లక్ష్యంగా పని చేస్తానని స్పష్టం చేశారు. ఇలాంటి అవకాశవాదులకు ప్రజలు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



## కవిత కోరినవి ఇవ్వాలి..

# కోర్ట్ ఆదేశం



హైదరాబాద్: తిహాద్ జైలులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి జైలు అధికారులను ఆదేశించింది. కొన్ని వస్తువులను స్వయంగా సమకూర్చుకునేందుకు అవకాశం ఇచ్చింది. జపమాల, పుస్తకాలు, పెన్నులు, ఇతర వస్తువులతో పాటు మెడిటేషన్ చేసుకునేందుకు, ఇంటి నుంచి ఆహారం, పరుపు, దుప్పట్లు తెచ్చుకునేందుకు, ఆభరణాలు ధరించేందుకు, లేసులు లేని బూట్లుకు అనుమతించాలని న్యాయస్థానం ఆదేశించింది. మార్చి 26న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఏ ఒక్కటీ అనుమతించలేదని కవిత తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్న అన్నింటినీ తెచ్చుకునేందుకు అనుమతించినట్లు జైలు సూపరింటెండెంట్ న్యాయస్థానానికి తెలిపారు. దీనిపై స్పందించిన రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి స్పష్టంగా లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది.

## రాహుల్‌పై ఇసికి...

# బిజెపి ఫిర్యాదు



న్యూఢిల్లీ: ఢిల్లీలో 'ఇండియా' కూటమి ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన'మ్యాచ్ ఫిక్సింగ్' ఆరోపణలు, ఇతర వ్యాఖ్యలకు గాను ఆయనపై 'కఠిన చర్య' తీసుకోవలసిందిగా ఎన్నికల కమిషన్ (ఇసి)కి భారతీయ జనతా పార్టీ (బిజెపి) సోమవారం విజ్ఞప్తి చేసింది. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్‌తో కూడిన పార్టీ ప్రతినిధివర్గం రాహుల్ గాంధీపై ఇసికి ఫిర్యాదు దాఖలు చేసింది. ఇసి అధికారులతో సమావేశం అనంతరం మంత్రి పూరి మీడియాతో మాట్లాడుతూ, బహిరంగ సభలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షుని వ్యాఖ్యలు 'అత్యంత అభ్యంతరకరం' అని, అవి ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధమైనవే కాకుండా తీవ్ర విపరిణామాలకు దారి తీయగలవని అన్నారు. 'ఆదివారం బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ, ఇవి (లోక్‌సభ ఎన్నికలు) ఫిక్స్‌డ్ మ్యాచ్ అని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం తమ మనుషులను ఇసిలో నియమించిందని కూడా ఆయన అన్నారు. ఇవిఎంల విశ్వసనీయతను కూడా ప్రశ్నించిన రాహుల్ ఎన్నికల అనంతరం రాజ్యాంగాన్ని రద్దు చేస్తారు (మారుస్తారు) అని ఆరోపించారు' అని పూరి విలేకరులతో చెప్పారు. 'రాహుల్ గాంధీపైన, ఇతర కాంగ్రెస్ నేతలపైన, ప్రతిపక్ష ఇండియా కూటమిలో ఇతర నేతలపైన కఠిన చర్య తీసుకోవలసిందిగా ఎన్నికల కమిషన్‌ను మేము అభ్యర్థించాం' అని పూరి తెలియజేశారు. రాహుల్ గాంధీ పదే పదే అటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అరుణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత అటువంటి వ్యాఖ్యల చేయడం మానరు కనుక లోక్‌సభ ఎన్నికల సమయంలో మాట్లాడకుండా ఆయనను అభిశంసించే విషయాని ఎన్నికల కమిషన్ పరిశీలించాలని అరుణ్ కుమార్ సూచించారు.

# వరంగల్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన కాంగ్రెస్

**హైదరాబాద్ ఏప్రిల్, 1 :** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 12 నుంచి 15 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తున్న కాంగ్రెస్ .. తాజాగా మరో అభ్యర్థిని ప్రకటించింది. ఎవరూ ఊహించని రీతిలో ఈ అభ్యర్థి ప్రకటన ఉండటం సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. వరంగల్ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ప్రకటిస్తూ అధికార ప్రకటనను కాంగ్రెస్ రిలీజ్ చేసింది. ఈమె.. మాజీ మంత్రి, సీనియర్ నేత కడియం శ్రీహరి కుమార్తె. సోమవారం నాడు సుదీర్ఘ సీఈసీ సమావేశం జరిగింది. ఈ భేటీలో తెలంగాణకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను కూడా ఖరారు చేయడం జరిగింది. నాలుగు స్థానాలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఒకే ఒక్క పార్లమెంట్‌కు మాత్రమే అభ్యర్థిని ప్రకటించడం జరిగింది. బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్యను ప్రకటించగా రాజీనామా చేసి బయటికొచ్చిన సంగతి తెలిసిందే. పార్టీపై ఉన్న వ్యతిరేకత, పార్టీ పరిస్థితి, కవిత అరెస్ట్ ఇవన్నీ మైనస్ కాబోతున్నాయని తాను అభ్యర్థిగా పోటీ చేయట్లేదని చెప్పి కారు పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాసి.. కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వాస్తవానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరిచయాలున్న కడియం శ్రీహరినే అభ్యర్థిగా ప్రకటిస్తారని పెద్ద ఎత్తునే ప్రచారం జరిగింది. ఇక అధికారిక ప్రకటన మాత్రమే మిగిలుందన్న రేంజ్‌లో హడావుడి జరిగింది. సీన్ కట్ చేస్తే.. కడియం కావ్యకు టికెట్ దక్కింది. అక్కడ వదిలేసి వచ్చిన సీటును.. ఇక్కడ కాంగ్రెస్ ఇచ్చేసిందన్న మాట. ఇది నిజంగా ఊహించనిదేనని కాంగ్రెస్ శ్రేణులు చెప్పుకుంటున్నాయి. అయితే కడియం రాకను స్థానికంగా కొందరు వ్యతిరేకిం చారు కూడా. పరిస్థితి ఎలా ఉంటుం దో.. హైకమాండ్ ఏం చేస్తుందో చూడా లి. కాగా.. కడియం శ్రీహరి, కావ్య గులాబీకి గుడ్ బై చెప్పి.. కాంగ్రెస్‌లో చేరబోతున్నారని అందరికంటే ముందుగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎక్స్‌క్లూజివ్‌గా చెప్పిన విషయం తెలిసిందే. అంతేకాదు.. కడియం కావ్యకే వరంగల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ అని కూడా దమ్మున్న ఏబీఎన్ ముందే చెప్పింది. ఏబీఎన్‌లో వచ్చిన వార్తలే అక్షర సత్యం అయ్యాయి. అటు చేరిక.. ఇటు టికెట్ వస్తుందన్న రెండు విషయాలు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి చెప్పినట్లుగానే నిజమయ్యాయి. పలు మెయిన్ స్ట్రీమ్ మీడియా, దినపత్రికల్లో పెద్ద ఎత్తున కడియం శ్రీహరి పేరే ప్రచారం జరిగింది కానీ.. ఏబీఎన్‌లో మాత్రం మొదట్నుంచీ కావ్య పేరే వచ్చింది.. అదే నిజమైంది కూడా. మరోవైపు.. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు మాత్రం ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. ఈ మూడు స్థానాలకు ఆశావహులు ఎక్కువగా ఉండటం, మంత్రులే రంగంలోకి దిగి తమ కుటుంబానికి ఇవ్వాల్సిందేనని గట్టిగా పట్టుబడుతుండటంతో పెండింగ్‌లో ఉంచాల్సిన పరిస్థితి వచ్చిందని టాక్. ఒకట్రెండు రోజుల్లో ఈ మూడు స్థానాలకు అభ్యర్థులను ఖరారయ్యే ఛాన్స్ ఉంది.



గరుడ వార్త
మంగళవారం, ఏప్రిల్ 2, 2024

## సంపాదకీయం

# మన ఆత్మగౌరవ ప్రతీకకు 'భారతరత్న' ఇంకెన్నడు..?

తెలుగుదేశం పార్టీని ప్రకటించిన సందర్భంలో నందమూరి తారకరామారావు "ఈ పార్టీ పేదవాడి ఆకలిమంటల్లోంచి పుట్టింది" అని చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. అప్పటి వరకూ ఏ రాజకీయ నాయకుడూ ఉపయోగించని పదజాలం అది. ఆ సమయంలోనే ఓ విలేకరి "మీ సిద్ధాంతం ఏమిటి రామారావు గారు?" అని ప్రశ్నించినపుడు ఎన్టీఆర్ నోటి వెంట సమాధానం బుల్లెట్‌లా వెలువడింది: "గ్రంథాలయాల్లో దుమ్ము పేరుకుపోయిన పుస్తకాల్లో మీకు మా సిద్ధాంతం కన్పించదు. మీ వీధిలో ఉన్న పేదవాడి ఆకలి చూపులలో మాత్రమే అది మీకు దర్శనమిస్తుంది" అంటూ ఆవేశంతో చెప్పారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో, "పేదవాడికి పట్టెడన్నం పెట్టడం, నిలువనీడ కల్పించడం, ఒంటినిండా బట్ట కప్పుకొని ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి కల్పించడం" తొలి ప్రాధాన్యతాంశంగా పేర్కొన్నారు. 1983లో అధికారంలోకి రాగానే కిలో రూ.2లకు 25 కిలోల బియ్యం పథకం, పక్కా గృహ నిర్మాణం, సగం ధరకే జనతా వస్త్రాలు వంటి పథకాలు అమలు చేశారు. సబ్సిడీ బియ్యం పథకం ప్రభుత్వ ఖజానాకు భారం అవుతుందని కొందరు అధికారులు చెప్పినపుడు "పేదవాడికి ఇంత నైవేద్యం పెట్టలేని ప్రభుత్వం దేనికండి?" అంటూ ఎన్టీఆర్ వారి మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీని స్పష్టమైన సిద్ధాంతాలతో, విధానాలతో, ఉన్నత రాజకీయ విలువలతో నడిపిన ఎన్టీఆర్ ఎన్నడూ వాటి నుండి దూరంగా జరగలేదు, ఎప్పుడూ రాజీపడలేదు. పరిపాలనలో సామాజిక న్యాయం, సంస్కరణలకు పెద్దపీట వేసి సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతుల్యం చేశారు. సామాన్యులు, రైతులు, మహిళలు బడుగు బలహీన వర్గాల సాధికారత కోసం ఎన్టీఆర్ చేసిన కృషి, కల్పించిన రాజకీయ భాగస్వామ్యం, ప్రవేశపెట్టిన పథకాలు ఆనాడు దేశానికే దిక్సూచిగా నిలిచాయి. కారణాలు ఏవైనా ఆనాడు దేశంలోని ప్రాంతీయ పార్టీలంటేనే సంకుచిత భావాలు కలిగి ప్రాంతీయతత్వాన్ని రేపుతాయనే అపప్రథ బలంగా నాటుకొని ఉండేది. తెలుగుదేశం పార్టీని సైతం అదేగాటన కట్టాలని కొందరు చూశారు. ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన అనంతరం తొలిసారిగా దేశ రాజధాని ఢిల్లీ వెళ్లి అక్కడ ఏర్పాటుచేసిన 'మీట్ ది ప్రెస్'లో పాల్గొన్నప్పుడు ఎన్టీఆర్‌ను ఓ విలేకరి "మీరు ప్రాంతీయవాది కదా? కేంద్రంతో కలిసి పనిచేయడం ఇబ్బంది కాదా?" అని అడిగాడు. దానికి సమాధానంగా ఎన్టీఆర్ "నేను మొదట భారతీయుణ్ణి. తర్వాతే తెలుగువాణ్ణి. అయినా రాష్ట్రాలు బలంగా ఉండాలని కోరుకోవడం ప్రాంతీయ వాదం కాదు. రాష్ట్రాలు బలంగా ఉంటేనే కేంద్రం బలంగా ఉండగలుగుతుంది" అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ అనగానే తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అందరూ అంటారు. నిజానికి ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవమే కాదు దేశంలోని రాష్ట్రాల ఆత్మగౌరవాన్ని సైతం నిలబెట్టారంటే అతిశయోక్తి కాదు. రాష్ట్రాల యూనియన్ అయిన భారతదేశంలో సమాఖ్య విధానం సంపూర్ణంగా అమలై వికేంద్రీకరణ జరగడం కోసం ఎన్టీఆర్ చేసిన కృషి అసామాన్యం, అద్వితీయం. పేరుకే ఫెడరలిజం కాకుండా రాష్ట్రాలు ఆత్మగౌరవంతో మనుగడ సాగించేలా కేంద్రం సహకరించాలని, అందుకొరకు రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇచ్చితీరాల్సిందేనని నాటి కేంద్ర ప్రభుత్వంపై ఎన్టీఆర్ ఒత్తిడి పెంచారు. రాష్ట్రాల హక్కుల సాధన కోసం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఒక వేదికపైకి తెచ్చి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కేంద్రీకృత విధానాలను ఎండగట్టారు. ఎన్టీఆర్ చొరవతో కేంద్ర–రాష్ట్ర సంబంధాల మీద ఏర్పాటయిన 'సర్కారియా కమిషన్'కు అనేక విజ్ఞప్తులు పంపి రాష్ట్రాలకు మరిన్ని నిధులు, అధికారాలు అందించేందుకు అవసరమైన సూచనలు చేయాలని కోరారు. ప్రాంతీయ ప్రయోజనాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే లోక్‌సభలో ప్రాంతీయ పార్టీలు ఎక్కువ ప్రాతినిధ్యం పొందడానికి కృషి చేయాలని, అందుకు కాంగ్రేసేతర పక్షాల మధ్య ఐక్యత సాధించాలని చెప్పేవారు. జాతీయ స్థాయిలో కాంగ్రేసేతర పార్టీలన్నింటినీ ఒక వేదిక మీదకు తీసుకురావడానికి ముందుగా ఆ ప్రయోగాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే ఆచరించి అందరినీ ఆశ్చర్యపరిచారు. 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో ఒకపక్క సీపీఐ, సీపీఎంలతో, మరోపక్క బీజేపీ, జనతా పార్టీలతో పొత్తు కుదుర్చుకొని రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాల్లో 35 స్థానాలను గెలుచుకొని లోక్‌సభలో అతిపెద్ద పార్టీగా తెలుగుదేశంను నిలిపి దేశం దృష్టిని తన వైపు తిప్పుకోగలిగారు. 1984 ఆగస్టులో గవర్నర్ రామ్‌లాల్, నాదెండ్ల భాస్కరరావు, కేంద్రంలోని ఇందిరా గాంధీ ప్రభుత్వం కుమ్మక్కై తనను పదవీచ్యుతుడిని చేశాక నెల రోజులపాటు ఎన్టీఆర్ చేసిన ప్రజాస్వామ్య పోరాటం స్వాంతత్ర్యానంతర దేశ రాజకీయ చరిత్రలో ఓ ఉజ్వల ఘట్టంగా మిగిలిపోతుంది. తిరిగి అధికారంలోకి వచ్చాక, ఎన్టీఆర్ కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలపైన తన పోరాటాన్ని మరింత ఉధృతం చేశారు. రాష్ట్రపతి పాలన విధించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 356ను తొలగించాలని డిమాండ్ చేయడంతోపాటు రాష్ట్ర చట్టాలను కేంద్రం వీటో చేసేందుకు అధికారం కల్పించే ఆర్టికల్ 200, 201లను సవరించాలని ఎన్టీఆర్ చేసిన ప్రతిపాదన ఆనాడు దేశంలో ఓ సంచలనం.

### త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన పై...

# జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి




**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** రానున్న 2 నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉన్నామని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో



వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో , గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు.మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించు కోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. పట్టణాలలో గ్రామాలలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని సిఎస్ పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గురించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు.

ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని, పట్టణాలు , నగరాలలో, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ కు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2203/- , సాధారణ రకం ధాన్యానికి 2183/- మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి ఎస్ అన్నారు.

జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సి.ఎం.ఆర్, రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని , క్షేత్రస్థాయిలో మరో సారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపీడీవో , పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు.

పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని , ప్రతి పాఠశాలలో అవసరమైన పనులు పాఠశాలలకు ఉన్న ప్రారంభం అయ్యే ముందే పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

ఎండల తీవ్రత రోజు రోజుకు కు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్ , మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు.

వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు.

వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు పలు సూచనలు జారీ చేసినారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఈఓ విజయ కుమారి డీ.ఎం.హెచ్. ఓ, రఘునాథ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తూంకుటలోని అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయండి

### - తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్ కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్లు



**శామీర్‌పేట, (గరుడ వార్త) :** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న గోదాములు, వెంచర్లు, బహుళ అంతస్తులకు అడ్డుకట్ట వేయాలని మున్సిపల్ కమిషనర్ కు కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. సోమవారం తూంకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కౌన్సిలర్లు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో కొందరి అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారని తెలిపారు. ఇలాంటి అక్రమార్కులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని వార్డులలో అక్రమంగా వెంచర్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని, అదేవిధంగా దేవరయంజాల్ పరిధిలోని దేవాయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుక వెళ్లారు. గతంలోని మున్సిపల్ కమిషనర్ జైత్రం నాయక్ తో మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ పన్నాల వాణి వీరారెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కరుణాకర్, కొందరు కౌన్సిలర్లు చేతులు కలిపి పలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తూంకుంట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ, అక్రమాలకు పాల్పడి వారి జేబులు నింపుకున్నారే తప్పా ఖజానాకు ఎలాంటి లాభం చేకూర్చలేదని మండిపడ్డారు. ఇప్పటికే వేల ఎకరాల దేవాలయ భూమి బినామీ పేర్లతో అప్పనంగా కాజేశారని, అదేవిధంగా ఎలాంటి నియమ నిబంధనలు అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెంచర్ల తో పాటు బహుళ అంతస్తుల నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయని, ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. దేవరయంజాల్ పరిధిలోని దేవాలయ భూముల్లో వెలిసిన గోదాములు, ఇతర నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ఖజానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై కొరడా జులిపించాలని, అక్రమార్కులు ఎంతటి వారైనా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ ను కోరారు. గతంలో పలుమార్లు వీటిపై వినతి పత్రం అందజేసినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని, ఇకనైనా చర్యలు తీసుకొని తూంకుంట మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై ఉక్కుపాదం మోపి, ఖజానాకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తూంకుంట మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ను కలిసిన వారిలో కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ , బొల్లబోయిన రాజ్ కుమార్ యాదవ్, నర్సింగ్, తదితరులు ఉన్నారు.

# వేసవికాలంలో దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాన్ని మించింది లేదు

### - అలియాబాద్ చౌరస్తా వద్ద చలివేంద్రం ప్రారంభించిన కమటం కృష్ణారెడ్డి






**శామీర్ పేట (గరుడ వార్త) :** మండుటెండల్లో దాహార్తిని తీర్చాలని సదుద్దేశంతో మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్దసోమవారం అమృత చలివేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి ప్రారంభించారు. శ్రీరామ ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో దోహదపడుతుందని, రాజీవ్ రహదారిపై నుండి వివిధ గ్రామాల్లోకి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం చలి కేంద్రన్ని ఏర్పాటుచేసిన కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించి కార్యక్రమంనకు హాజరు అయినా ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ ను వారికీ అందించారు. ప్రతి వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని శ్రీరామ ఆటో యూనియన్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె వెంకటేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు గొలుసుల కరుణాకర్, మాజీ అధ్యక్షుడు తాడెం యాదగిరి, రసినఫిక్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిఎంఆర్ కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**శామీర్ పేట, (గరుడ వార్త) :** శామీర్ పేట మండలం అలియాబాద్ చౌరస్తాలోని సీఎంఆర్ కన్వెన్షన్ లో నేడు మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ శామీర్ పేట మండల అధ్యక్షుడు సుదర్శన్ సోమవారం తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్నట్లు చెప్పారు. కేటీఆర్ తో పాటు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి శామీర్ పేట మండలంలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# మూడేళ్ల తర్వాత రిటైర్మెంట్స్...

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఉద్యోగ విరమణలు ప్రారంభమయ్యాయి. 2021, మార్చిలో అప్పటి ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచింది. దీంతో మూడేళ్లు రిటైర్మెంట్లు ఆగిపోయాయి. రిటైర్మెంట్ అవ్వాల్సిన వారు కంటిన్యూ అయ్యారు. మూడేళ్లు కావడంతో మళ్లీ రిటైర్మెంట్లు మొదలయ్యాయి. పలు కార్యాలయాల్లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది రిటైర్ అయ్యారు. వారికి అధికారులు అభినందనలు తెలిపారు.తెలంగాణలో మార్చి 30న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖలు, సొసైటీల్లో ప్రభుత్వరంగ సంస్థల్లో 60 మంది, ఆర్టీసీలో 176 మంది, పోలీస్ శాఖలో 100 మంది రిటైర్ అయ్యారు. రిటైర్ అయిన వారికి గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, జీపీఎఫ్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రతీనెల ఇచ్చే పింఛన్ ఖరారు చేసి మరుసటి నెల నుంచి మంజూరు చేయాలి.ఇక రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఉద్యోగులు నెల ముందే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

వీటిని ఏజీ కార్యాలయంలో ఆమోదించిన తర్వాత విరమణ ప్రోత్సాహకాలు అందుతాయి. పింఛన్ మినహా ఇతర ప్రోత్సాహయాలు ఆలస్యం అవుతున్నాయని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ చనిపోయిన వారికి సైతం ఆరు నెలలు గడిచినా ప్రోత్సాహకాలు అందడం లేదని వాపోయారు. ఉద్యోగి రిటైర్ అయిన రోజు ప్రోత్సాహకాలు అందించాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా కేసీఆర్ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలో మూడేళ్లపాటు ఉద్యోగాల భర్తీ నిలిచిపోయింది. ఖాళీలు కాకపోవడంతో పోస్టులు అలాగే ఉండిపోయాయి. దీంతో మూడేళ్లు నిరుద్యోగులు సర్వీస్ కోల్పోయారు. ఇక కొంతమంది వయోపరిమితి దాటడంతో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అర్హత కూడా కోల్పోయారు.

# 3 రోజుల్లో నాలుగు ఆస్పత్రులు సీజ్


## ఆడపిల్లలను చిదిమేస్తున్న డాక్టర్లు

**ఖమ్మం:** ప్రాణాలు నిలబెట్టాల్సిన వైద్యులే నిలువునా ప్రాణాలు తీస్తున్న ఉదంతాలు ఖమ్మం కేంద్రంగా నివ్వెరపోయేలా చేస్తున్నాయి. మానవత్వం మంటగలిసేలా కొందరు వైద్యులు డబ్బుల కోసం చేస్తున్న వికృత క్రీడ తోటి వైద్యులను సిగ్గుపడేలా చేస్తున్నాయి. కేవలం మూడు రోజుల్లోనే నాలుగు హాస్పిటళ్లు సీజ్ అయ్యాయంటే కొందరు ప్రయివేటు వైద్యులు చేస్తున్న దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖమ్మంలో విలువలతో కూడిన వైద్యం చేస్తున్న డాక్టర్లను మానసికంగా కుంగదీస్తోందన్న చర్చ జరుగుతోంది. మరీ బాధాకరమైన విషయం ఏమంటే సంతాన సాఫల్య కేంద్రం అంటూ బోర్డులు పెట్టి కడుపులో పెరిగే పసి కందుల్ని చిదిమేస్తున్న వైనం వైద్య లోకాన్ని యావత్ సమాజం ముందు సిగ్గుపడేలా చేస్తోంది. మరి ఇంతలా పెచ్చుమీరి పోయిన ఈ తంతును జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారులు ఇంతవరకూ ఎందుకు గుర్తించలేక పోతున్నారనే విషయంపై సర్వత్రా విమర్శలు, అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అబార్షన్లకు పాల్పడే హాస్పిటళ్ల రద్దుకు కూడా సిఫారసు చేసేందుకు వెనుకాడబోమని ఐఎంఏ పెద్దలు ప్రకటించారు. చట్ట ప్రకారం ఆయా హాస్పిటళ్లపై చర్యలు ఉంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇలాంటి ఘటనలు సహించబోమన్నారు.ఖమ్మంలో అబార్షన్లు నిర్వహించే హాస్పిటళ్ల సంఖ్య రోజురోజుకూ వెలుగులోకి వస్తున్నాయి. అబార్షన్ల వ్యాపారమే ధ్యేయంగా పలువురు ఖమ్మం కేంద్రంగా ఈ అమానవీయ దందాకు తెరలేపినట్టు విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. పేరుకు సంతాన సాఫల్య కేంద్రం అంటూ ఊదరగొట్టే హోర్డింగులు పెట్టి మరీ చట్ట విరుద్ధమైన చర్యలకు నిస్సిగ్గుగా తెగబడుతున్నారు. అది ఎంతలా అంటే ఒక్కో హాస్పిటల్‌లో రోజుకు కనీసం ఐదుగురికి అబార్షన్లు చేస్తున్నట్టు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు గుర్తించడం విస్తుగొలుపుతోంది. రెండు రోజుల కిందట మూడు హాస్పిటళ్లను సీజ్ చేసిన డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ డా.సైదులు విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు ఖమ్మం నడిబొడ్డున చర్చి కాంపౌండ్ సమీపంలోని సుగుణ హాస్పిటల్‌పై దాడి చేసి ఇద్దరు నెలలు నిండని గర్భిణులకు అబార్షన్లు చేసే క్రమంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అప్పటికే ఆ ఇద్దరు మహిళలకు ఇంజక్షన్లు ఇచ్చి అబార్షన్‌కు సిద్ధం చేసి ఉంచిన సమయంలో పోలీసు శాఖ, వైద్యారోగ్య శాఖ దాడులు చేసి పట్టుకున్నారు. అనంతరం సీజ్ చేశారు. సభ్యసమాజం సిగ్గుపడేలా ఉన్న ఘటనలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కేవలం మూడు రోజుల్లో నాలుగు హాస్పిటళ్లు సీజ్ కావడాన్ని బట్టి జిల్లా కేంద్రంలో ఎలాంటి వైద్యం నిర్వహిస్తున్నారో గుర్తించవచ్చు. కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా ఎలాంటి భయం లేకుండా, చట్ట విరుద్ధంగా అమానవీయ చర్యలకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. డీఎంహెచ్ఓ డా.మాలతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ క్రాస్ రోడ్డు చర్చి కాంపౌండ్ కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న సుగుణ హాస్పిటల్ లో ఇద్దరు నెలలు నిండని మహిళలకు ఆబార్షన్ చేస్తుండగా జిల్లా అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ యువరాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి, ట్రైనీ ఐపీఎస్ అధికారిణి మౌనిక సంయుక్త ఆధ్వర్యంలో సమాచారం మేరకు రెడ్ హ్యాండెడ్ గా హాస్పిటల్ నిర్వాహకులను పట్టుకున్నారు. హాస్పిటల్ నిర్వాహకులు ఇద్దరు మహిళలకు ఆబార్షన్ చేసేందుకు ఇంజక్షన్ చేసి రెడీగా ఉంచినట్లు డా. మాలతి తెలిపారు. ఈ ఇద్దరు మహిళలు ఇతర ప్రాంతానికి చెందినవారేనని చెప్పారు. వీరికి 18 వారాలు, రెండునెలలు నిండనివారే. హాస్పిటల్ నిర్వాహకుల వద్ద నెలలు నిండని 50 మంది మహిళల కేసు షీట్లు లభించాయని తెలిపారు. ఆబార్షన్ చేయించుకోవడానికి వచ్చిన వారి వివరాలను ఐపి, ఓపి లో నమోదు చేయలేదన్నారు. ప్రతి కేసు షీట్ కు కోడ్ వేసి ఉన్నాయని అన్నారు. నిర్వహకులు కోడ్ ఏంటని అడిగితే సమాధానం చెప్పడం లేదన్నారు. ఆబార్షన్ కు వచ్చిన మహిళలు వాంతులు, కడుపు నొప్పితో అడ్మిట్ అయినట్లు చూపెడు తున్నారని ఆమె తెలిపారు. మహిళలను కోదాడ, కరీంనగర్, మహబూబాద్, కోరివి, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు చెందినవారిగా గుర్తించించినట్లు చెప్పారు. స్కానింగ్ మిషన్ ను,రికార్డ్స్, కంప్యూటర్లను, హాస్పిటల్ను సీజ్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆబార్షన్ కు సిద్ధం చేసిన ఇరువురి మహిళలను జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు ఆమె చెప్పారు.

**ఒక్కో సెంటర్‌లో యాభైకి పైగా అబార్షన్లు..**


ఖమ్మం కేంద్రంగా సాగుతున్న అబార్షన్ల దందాను పరిశీలిస్తే ఖమ్మం చుట్టుపక్కల జిల్లాలకే కాక హైదరాబాద్ లాంటి నగరాల నుంచి సైతం గర్భిణులను రప్పించుకుని బేరం మాట్లాడుకుని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులూ, ఆరు కాయలుగా వర్ధిల్లేలా చక్క బెట్టుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అవాంచిత గర్భం అని భావించిన వారికి ఈ హాస్పిటళ్లే దిక్సూచీలా మారుతున్నాయి. డీఎంహెచ్ఓ డా. మాలతి మీడియాతో మాట్లాడుతూ ఒక్కో సెంటర్‌లో కనీసం యాభైకి పైగా కేసులు ఉన్నట్టు తమ వద్ద సమాచారం ఉందని చెప్పడాన్ని బట్టి ఏ స్థాయిలో అబార్షన్లకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇంతకి తెగించిన ఈ వైద్యులు తమ అక్రమం బయటపడకుండా ఉండేందుకు ప్రత్యేకంగా కేస్‌షీట్లు నిర్వహిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. ప్రత్యేకంగా స్కానింగ్ యంత్రాలు వాడుతూ ఆడ, మగ అనే విషయాలు కూడా తేటతెల్లం చేసినందుకు ప్రత్యేకంగా ఫీజులు దండుకుంటున్నారని అధికారులు గుర్తించారు. ఇంత అక్రమం జరుగుతున్నా అధికారులు ఇంత వరకూ గుర్తించక పోవడాన్ని బట్టి పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఈ అమానవీయ వ్యాపారాన్ని ఉక్కు పాదంతో అణచివేసి ఆయా హాస్పిటళ్ల గుర్తింపును రద్దు చేయాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి ఆరోపణలు ఉన్న మరిన్ని ఆస్పత్రులపై నిఘా ఉంచి నిజాలను నిగ్గు తేల్చాలన్న డిమాండ్ పెరుగుతోంది.

# నిరంకుశత్వం వైపు పరిగెడుతున్న ప్రజాస్వామ్య




ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటు దిశగా గణనీయమైన పురోగతి భారత ఉపఖండంలోనూ, సమీప తూర్పు దేశాల్లోనూ ఏనాడో ఆరంభమైంది. సమాజంలో 'స్వేచ్ఛ, ఆమోదయోగ్యత, సమానత్వం, సమగ్రత'ల ప్రాతిపదికగా, సనాతన భారతీయ ధర్మానికి అనుగుణంగా, పౌరులకు నాణ్యమైన, గౌరవప్రదమైన జీవనం లభించేలా పరిఢవిల్లిన మహత్తర ప్రజాస్వామ్య భావన భారతదేశం స్వంతం. భారతదేశంలోని సర్వతంత్ర స్వతంత్ర గణతంత్ర రాజ్యాల నాటినుండే తొలినాటి ప్రజాస్వామ్య సంస్థల ఆవిర్భావం జరిగిందని చరిత్ర చెపుతున్నది. ప్రాచీన భారతావనిలోనే ప్రజాస్వామ్య రాష్ట్రాలు ఉద్భవించాయని గ్రీక్ చరిత్రకారుడు డియోడోరస్ సైతం ధ్రువీకరించాడు. భారతదేశంతో సహా బ్రిటీష్ సామ్రాజ్య పరిధిలోని పలు దేశాలు బ్రిటీష్ పార్లమెంట్ విధానాన్ని స్వీకరించాయి. భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం, 1950లో రాజ్యాంగం ఏర్పడినాక, సమాఖ్య విధాన పార్లమెంటరీ తరహా ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావడంతో, ఆధునిక ప్రజాస్వామ్యం ప్రారంభమైంది. భారత మొదటి ప్రధానమంత్రి నెహ్రూ ప్రజాస్వామ్యానికి పటిష్టమైన పునాదులు వేసినప్పటికీ, అడపాదడపా అనేక అవాంతరాలను ఎదుర్కుంటూ నిలదొక్కుకుంది. 'ఆధునిక ప్రజాస్వామ్యానికి ఆద్యుడు'గా అమెరికా మాజీ అధ్యక్షుడు జార్గ్ వాషింగ్టన్‌ను పేర్కొంటారు. మరో మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ ప్రజాస్వామ్యాన్ని "ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వం"గా నిర్వచించాడు. ఆంగ్లేయ తత్త్వవేత్త, వ్యావహారిక సత్తావాదం స్థాపకుడు జాన్ లాక్‌ను కూడా 'ప్రజాస్వామ్య పితామహు'డని అంటారు. ప్రజలచే పాలన అనే స్ఫూర్తికి కాని, పౌరులకు తాము కోరుకునే, తమ గొంతు వినే వ్యవస్థగా కాని ఆధునిక ప్రజాస్వామ్యం కట్టుబడిలేదనాలి. అప్పుడప్పుడో, ఒక క్రమపద్ధతిలోనో, న్యాయబద్ధంగానో అన్యాయబద్ధంగానో నిర్వహిస్తున్న ఎన్నికలు మాత్రమే ప్రజాస్వామ్యానికి నిదర్శనం, గీటురాయి అనే అపోహ కలుగుతున్నది. కఠోర వాస్తవం ఏమిటంటే, ప్రపంచం మొత్తం ప్రస్తుతం 'నిరంకుశత్వాలు, ప్రజాస్వామ్యాలు'గా విడిపోయింది. వాస్తవానికి మనం అనుకుంటున్న మెజారిటీ ప్రజాస్వామ్యాలు కూడా దాదాపుగా అర్ధ నిరంకుశాలే. ప్రజాస్వామ్యం భవిష్యత్తు విషయంలో అసంతృప్తి సర్వత్రా వ్యక్తమవుతున్నది. పరిపక్వత చెందిన ప్రజాస్వామ్యంలో నాయకులు ప్రజల భాగస్వామ్యాన్ని, సలహాలను, సూచనలను స్వాగతిస్తారు, ప్రోత్సహిస్తారు. అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి పుష్కలంగా అవకాశాలు కలిగించి, విభిన్న దృక్కోణాలకు విలువ ఇస్తారు. అలాంటి ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం పాత్ర తక్కువ నియంత్రణలు కలిగిందిగా, ప్రజలు నమ్మినదాన్ని, కోరుకున్న దాన్ని సులభతరంగా పొందడానికి సహకరించేదిగా ఉంటుంది. ప్రజలు తాము ఎంపికచేసుకున్న రాజకీయ పార్టీలోకాని, ఇతర సమూహాలలోకాని నిరభ్యంతరంగా చేరే అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్యం పరిపక్వత చెందక, నియంతృత్వ ధోరణులు ఉన్న చోట పార్టీ, ప్రభుత్వం, దేశంపై సంపూర్ణ నియంత్రణ చేసే ఒకే ఒక్క నాయకుడు వుంటాడు. 'నిరంకుశ తరహా ప్రజాస్వామ్య నాయకత్వం', 'ప్రజాస్వామ్య నియంతృత్వం' అనే రెండు విచిత్ర ప్రజాస్వామ్య విధానాలు ఇటీవలికాలంలో ఆవిర్భవించి, పుంజుకుంటున్నాయి. ఈ రెండింటిలోనూ నిర్ణయాధికారాలన్నీ ఒకే ఒక్క వ్యక్తి (నాయకుడు) చేతుల్లో కేంద్రీకృతమై ఉంటున్నాయి. క్యాబినెట్ సహచరులతో సహా, పౌర సంఘాల, బ్యూరోక్రాట్ల, మేధావుల, వివిధ రంగాలకు చెందిన నిపుణుల సూచనలు కూడా ససేమిరా పట్టించుకోని పరిస్థితి ఉంటున్నది. భారతదేశానికి సంబంధించినంత వరకు 'ప్రజాస్వామ్య నియంతృత్వం' ఇందిరాగాంధీ పాలనలో మొదలైందని చెప్పాలి. ప్రాంతీయపార్టీల ఆవిర్భావంతో, వ్యవస్థాపకుడి తిరుగులేని ఆధిపత్యం ప్రజాస్వామ్యానికి ఇబ్బందికరంగా మారిందనవచ్చేమో! స్వాతంత్ర్యానంతర భారతావనిలో రాజకీయ పార్టీల నిర్ణయాధికారం ఒక అద్భుతమైన 'టీం వర్క్'లాగా ఉండేది. కాంగ్రెస్ పార్టీ 'పార్లమెంటరీ బోర్డ్' కానీ, కమ్యూనిస్ట్ పార్టీ 'పోలిట్ బ్యూరో' కానీ, అలాంటి ఏర్పాటే ఉన్న జనసంఘ్ లేదా దాని రూపాంతరమైన భారతీయ జనతా పార్టీ కాని, 'ఏకాభిప్రాయం' ఆధారంగా నిర్ణయాలు తీసుకునేవి. క్రమేపీ 'ఏకాభిప్రాయం' అర్థమే మారిపోయి, 'ఏక వ్యక్తి అభిప్రాయం'గా, ఏకస్వామ్యంగా మారింది. ఒకానొక కాలంలో ఏ రాజకీయ పార్టీలోనైనా అంచెలంచెలుగా నిచ్చెన మెట్లు ఎక్కాలంటే పార్టీ ప్రాథమిక సభ్యత్వం తప్పనిసరి. అదిప్పుడు పూర్తిగా గత చరిత్ర. అలాగే సర్పంచ్ స్థాయి నుంచి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగేవారు. ఇక ఇప్పుడు అన్నీ సత్వరమార్గాలే! చిలక్కొయ్యకు తగిలించిన చొక్కాలు మార్చినంత సులభం. మరీ చెప్పాలంటే, రసాయన శాస్త్రంలోని 'సబ్లిమేషన్' ప్రక్రియలో ఒక పదార్థం నేరుగా ఘనస్థితి నుండి మధ్యస్థ ద్రవస్థితి దాటవేసి, వాయుస్థితికి మారడంలాగా. చాలామందిలో రాజకీయ భావజాలం కాని, నిబద్ధత కాని అసలే లేవు. ఒక హార్డ్‌కోర్ కమ్యూనిస్ట్ పార్టీ వ్యక్తి, లేదా నిబద్ధతగల ఒక సెక్యులర్ పార్టీ సభ్యుడు, రాత్రికి రాత్రే సభ్యత్వంతో సంబంధం లేకుండా, మతతత్త్వ పార్టీ పక్షాన ఎన్నికల బరిలో దిగుతున్నారు. అలాగే ఇటు నుండి అటు మారుతున్నారు. అలా మారినవారికి వెంటనే పార్టీ టికెట్ ఇవ్వకూడదన్న నిబంధన పెట్టే ధైర్యం ఎన్నికల కమీషన్?కు ఏమాత్రం లేదు. పలుకుబడి కలవారికి, సంపన్నులకు, పార్టీ సభ్యత్వం తీసుకుని, కొంతకాలం వేచి వుండి, ఆ తరువాతే ఎన్నికలలో పోటీ చేయాల్సిన అవసరం లేనే లేదు. దీన్నే ఆంగ్లంలో 'లీప్ ఫ్రాగింగ్' అంటారు. రాజకీయ పార్టీగా నమోదు చేసుకుంటున్నప్పుడు ఉన్నతమైన ఆదర్శాలను వల్లించని రాజకీయపార్టీ వుండదు. ఆచరణలో మాత్రం శూన్యం. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగానూ, భారతదేశంలోనూ, కొన్ని రాష్ట్రాలలోనూ చోటుచేసుకుంటున్న కొన్ని సంఘటనల అంతరార్థాలను నిశితంగా అవగతం చేసుకున్నవారిని ఆందోళనకు కలుగుతున్నది. కాంగ్రెస్ పార్టీ హిందు సమాజాన్ని అణచి వేసేందుకు వక్రీకరించిన రాజ్యాంగాన్ని మార్చాలంటే తమ పార్టీకి 400 లోక్?సభ స్థానాలు అవసరమౌతాయని కర్నాటక బీజేపీ ఎంపీ అనంత్ కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయి. బీజేపీ అధినాయకత్వం ఆ వ్యాఖ్యలను ఖండించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిదంబరం ఆ మాటలు 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముగింపు'గా ముద్రవేశారు. డాక్టర్ ఎన్. భాస్కర రావు అనే ఒక సామాజిక పరిశోధనా మార్గదర్శి 'రెజువెనేటింగ్ ద రిపబ్లిక్' అనే తన ఆంగ్ల పుస్తకంలో ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యానిస్తూ%--% చాలామంది భారతీయులకు, అందునా యువతకి, స్వాతంత్ర్య సౌధం ఎంతమంది త్యాగాల పునాది మీద నిర్మించబడిందో అవగాహన లేదంటారు. వారికి స్వాతంత్ర్యం, గణతంత్రం, రాజ్యాంగం లాంటివాటి ద్వారా ప్రయోజనాలు పొందడం మాత్రమే కావాలని చెబుతారు. నిజానికి ఇన్ని దశాబ్దాల కాలంలో దేశ గణతంత్ర పరిస్థితి ఒకేలా స్థిరంగా లేదని, మొదటి 25 సంవత్సరాలు ఒకే ఒక పార్టీ పెత్తనం నడిచిందని, తరువాతి 25 యేళ్లలో సంకీర్ణ ప్రభుత్వాలు నడిచాయని, ప్రస్తుతం ఒకే నాయకుడు, ఒకే పార్టీ అన్న లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయని చెబుతారు. ఇదే పంథా మరొక 25 యేళ్లు సాగుతుందా అన్నది ప్రజల ఊహాగానాలకే వదిలేద్దామంటారు. ఏటా ప్రపంచ దేశాలలో ప్రజాస్వామ్య పరిస్థితుల మీద నివేదిక విడుదల చేసే 'వెరైటీస్ ఆఫ్ డెమోక్రసీస్' అనే సంస్థ తన నివేదికలో నియంతృత్వం పరంగా ప్రపంచ దేశాలలో భారత్ 'విశ్వగురు' స్థానంలో ఉందని పేర్కొంది. ఎన్నికలు జరిగే నియంతృత్వ దేశం స్థాయికి భారత దేశం పడిపోయిందని వెల్లడించింది. భారత్ అసలు ప్రజాస్వామ్య దేశంగానే లేదని తీర్మానించింది. అలాగే, మూడింట రెండువంతులకు పైగా భారతీయులు దేశంలో 'నిరంకుశ' లేదా 'సైనిక' పాలనకు మద్దతు ఇస్తున్నట్లు 'ప్యూ రీసర్చ్ సెంటర్' నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఇలాంటి కథనాలు భారత దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితిపై ఆందోళన కలిగిస్తున్నాయి.

# బిక్కేరు నుంచి ఇసుక తరలింపు...!



**గుండాల :** ఇసుక అక్రమ రవాణా నివారణకు ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా అవి అమలుకు నోచుకోవడంలేదనడానికి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. బిక్కేరు గర్భాన్ని చీల్చి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తుండగా అడ్డుకోబోయిన రైతులను 'అడ్డొస్తే తొక్కేస్తాం' అంటూ ఇసుక అక్రమరవాణాదారులు బెదిస్తున్నారంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మండలంలోని బండకొత్తపల్లి బిక్కేరువాగు నుంచి రాత్రి సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. బిక్కేరువాగు ప్రాంతం నుంచి ఇసుకను తరలిస్తే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని తద్వారా వేసవిలో నీటి కొరత ఏర్పడుతుందని రైతులు, గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రతీ రోజు గ్రామంలో రాత్రి 10గంటలు దాటిందంటే ట్రాక్టర్ల మోతతో ఈ ప్రాంతం దద్దరిల్లిపోతోందని, ఆ సమయంలో పొరపాటున అటువైపు ఎవరైన వచ్చినారంటే అడ్డం వస్తే తొక్కించే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో పాటు ట్రాక్టర్లను అనుభవం లేని 18సంవత్సరాలలోపు పిల్లలు కూడా ట్రాక్టర్లను నడుపుతూ ఇసుకను తరలిస్తుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. బండకొత్తపల్లి గ్రామం యాదాద్రిభువనగిరి జిల్లాలో సరిహద్దు గ్రామాన్ని ఆనుకుని ఉన్న జనగాం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. మండలంలోని నూనెగూడెం, మర్రిపడగ, సీతారాంపురం, వెల్మజాల, రామారం, కొమ్మాయిపల్లి గ్రామాలకు ఇసుక సమస్య తీవ్రంగా ఉండడంతో దీన్ని ఆసరాగా చేసుకున్న ఇసుకాసురులు రాత్రి సమయంలో ఇసుకను తరలిస్తూ ఎక్కువ ధరకు విక్రయించి, జేబులు నింపుకుంటున్నారు.

# భారత్ రైస్ ఎక్కడ......?

## – రూ.29కే సన్నబియ్యమంటూ కేంద్రం ప్రచారం
## – ఇంకా విధి విధానాలు రాలేదంటున్న ఎఫ్‌సీఐ




**మహబూబాబాద్ :** బియ్యం ధరలు రోజు రోజుకు ఆకాశాన్నంటుతుండడంతో పేద ప్రజల కోసం భారత్ రైస్ పేర కేంద్ర ప్రభుత్వం అందిస్తా మని ప్రకటించింది. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాలో అలాంటి భారత్ రైస్ విక్రయ కేంద్రాలు ఎక్కడా కనిపించడం లేదు. సన్నబియ్యం కిలో రూ.29కే అందిస్తామని చెప్పి 50 రోజులు కావొస్తున్నా ఆ బియ్యం కేంద్రాల జాడే ఇప్పటి వరకు లేదు. తక్కువ ధరకు సబ్సిడీ బియ్యం ఎప్పుడు వస్తాయా.. అని సామాన్యులు, నిరుపేదలకు ఎదురుచూపులు తప్పడం లేదు. కొద్ది నెలల క్రితం నుంచి ధాన్యం ధరలు పెరుగుతుండడంతో బియ్యం ధరలు కూడా పోటీ పడుతూ.. అమాంతం పెరుగుతున్నాయి. నీటి సమస్య తీవ్రతరం కావడంతో వరి విస్తీర్ణం రాష్ట్రంలో తగ్గిపోయింది. దీంతో ముందే ఊహించిన వ్యాపారులు ధాన్యం ధరలు పెంచేసి తమకు అనుకూలంగా ఉన్న మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాంలలో దాచుకున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు కింద పండించిన సన్నధాన్యం ద్వారా తయారైన బియ్యాన్ని అత్యధికంగా హైదరాబాద్ మహానగరానికి సరఫరా చేసేవారు. అలాంటిది నాగార్జునసాగర్‌లో ఈ ఏడాది నీటి నిల్వలు తగ్గిపోవడంతో వరి విస్తీర్ణం బాగా తగ్గింది. ఫలితంగా బియ్యానికి సంక్షోభం ఏర్పడుతుండడంతో వ్యాపారులు సన్నధాన్యం కొనుగోలుకు పక్క మండలాలు, రాష్ట్రాల వైపు ఖరీదులకు మొగ్గ చూపారు.

# వరంగల్ టిక్కెట్ పై ఇంకా సస్పెన్స్

వరంగల్: స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య తెర దించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీప్ దాస్ మున్షీ వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీహరి తో పాటు కొంతమంది అనుచరులు కూడా రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీప్ దాస్ మున్షీ కండువా కప్పడంతో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికల్లో భారీగా సీట్లు సాధించాలనే లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన రెండు నెలల దాకా కాంగ్రెస్ పార్టీ.. ఇతర పార్టీల నాయకులను ఇప్పట్లో తీసుకోబోమని ప్రకటించింది. కానీ దేశంలో బిజెపి అనుకూల పవనాలు వీస్తున్నాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. అధికారంలో ఉన్న తెలంగాణలో అధిక సంఖ్యలో ఎంపీలను గెలుచుకోవాలని భావించిన కాంగ్రెస్ పార్టీ.. చేరికలకు పచ్చ జెండా ఊపింది. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చేవెళ్ల భారత రాష్ట్ర సమితి పార్లమెంటు సభ్యుడిగా నిన్నటి వరకు కొనసాగిన రంజిత్ రెడ్డి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఎన్నికల్లోనూ రంజిత్ రెడ్డి చేవెళ్ల పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమె మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. మీరు మాత్రమే కాకుండా స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్య కూడా ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందు కడియం కావ్యను భారత రాష్ట్ర సమితి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిపింది. అనూహ్య పరిస్థితుల్లో ఆమె వరంగల్ స్థానం నుంచి తప్పుకుంది. పైగా భారత రాష్ట్ర సమితి పనితీరుల ఉద్దేశించి హాట్ హాట్ గా కామెంట్స్ చేసింది. ఆ కామెంట్స్ ను ఒక లేఖ రూపంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు పంపించింది. కడియం శ్రీహరి, కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వరంగల్ పార్లమెంట్ స్థానం ఆమెకే కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే దానికి సంబంధించి చర్చలు పూర్తయ్యాయని.. అధిష్టానం నుంచి బలమైన హామీ లభించడం వల్లే శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలుస్తోంది.. అయితే టికెట్ పై ఇంకా కావ్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తిస్థాయిలో స్పష్టమైన హామీ రాలేదని తెలుస్తోంది. కొందరేమో టికెట్ పై అధిష్టానం క్లారిటీ ఇవ్వడంతోనే భారత రాష్ట్ర సమితి అధినేత కేసిఆర్ కు కావ్య లేఖ రాసిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు తాము కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు వెళ్తున్నాం అనే విషయంపై శ్రీహరి క్లారిటీ ఇచ్చారు. ఓడిపోయే పార్టీలో తన బిడ్డను పార్లమెంటు సభ్యురాలుగా పోటీ చేయించి.. ఆమె రాజకీయ జీవితాన్ని ఇబ్బంది పెట్టదలుచుకోలేదని శ్రీహరి వ్యాఖ్యానించారు. శ్రీహరి పార్టీలో చేరిన నేపథ్యంలో.. ఆమె కూతురికి టికెట్ ఇచ్చారని ప్రచారం జరుగుతున్న సమయంలో.. ఇన్నాళ్లపాటు వరంగల్ పార్లమెంట్ స్థానంపై ఆశలు పెంచుకున్న వారి పరిస్థితి ఏమిటనేది అంతు పట్టకుండా ఉంది. అయితే వారికి రేవంత్ ఏవైనా హామీలు ఇస్తారా? నామినేటెడ్ పోస్టుల్లో స్థానం కల్పిస్తారా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సింది ఉంది.

# లోక్‌సభ ఎంపిల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు



**న్యూఢిల్లీ :** ప్రస్తుత లోక్‌సభలోని 514 మంది సిట్టింగ్ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ విషయం అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) అధ్యయనంలో వెల్లడైంది. గతంలో ఎంపీలు సమర్పించిన అఫిడవిట్లను విశ్లేషించిన ఎడిఆర్ పలు వివరాలతో ఈ నివేదిక విడుదల చేసింది. అలాగే ఈ నివేదిక ప్రకారం.. ఎంపిల్లో 5 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారు. వీరి ఒక్కొక్కరి సంపద రూ.100 కోట్లకు పైమాటే. క్రిమినల్ కేసులు నమోదైన వారిలో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, కిడ్నాప్, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నాయి. మొత్తం 9 మందిపై హత్య కేసులు నమోదుకాగా.. వారిలో ఐదుగురు బిజెపికకి చెందినవారే. 28 మందిపై హత్యాయత్నం కేసులు నమోదైతే.. వారిలో 21 మంది బిజెపికి చెందినవారే కావడం గమనార్హం. మహిళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు, 3 అత్యాచారం కేసులు నమోదయ్యాయి. అలాగే కోటీశ్వర్లలో ఎక్కువ మంది బిజెపి, కాంగ్రెస్‌లకు చెందినవారే. ధనిక ఎంపీల్లో కాంగ్రెస్‌కు చెందిన నకుల్‌నాథ్ ప్రథమ స్థానంలో ఉండగా.. తర్వాతి స్థానాల్లో డీకే సురేశ్ (కాంగ్రెస్), కనుమూరు రఘురామ కృష్ణరాజు ఉన్నారు. ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఎంపీలపైనే ఎక్కువగా క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఏడీఆర్ విశ్లేషణలో తేలింది. ఆయా రాష్ట్రాల్లో సగానికిపైగా ఎంపీలపై కేసులున్నాయి. ఎంపీల విద్యార్హతలను కూడా ఏడీఆర్ తన నివేదికలో పేర్కొంది. 73శాతం మంది ఎంపీలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు వెల్లడించింది.

# గులాబీ కొత్తా నేతాలండి...


హైదరాబాద్: అవును.. పాత తరం నాయకులను నమ్ముకుంటే ఎప్పటికైనా అంతే. కష్టకాలంలో ఎవరూ తోడుండరు. నిజాయితీగా ఉండే వాళ్లు కొందరే ఉంటారు. నేటి తరం రాజకీయ నేతల్లో అలాంటోళ్లు అరుదుగా కనిపిస్తారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా అదే పార్టీని నమ్ముకుని ఉండేవాళ్లు కొందరే. మిగిలినోళ్లంతా మారేటోళ్లే. ఆ విషయం గులాబీ బాస్ కు తెలియంది కాదు. ఎందుకంటే.. ఫిరాయింపులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదలుపెట్టింది ఆయనే కాబట్టి. కేవలం డబ్బు, బ్యాక్ గ్రౌండ్ ఉంటే సరిపోదన్నది ఇప్పటికైనా కేసీఆర్ కు తెలిసి వచ్చి ఉండాలి. కేసీఆర్ కు మాత్రమే కాదు అన్ని రాజకీయ పార్టీల నేతలకు ఈ ఫిరాయింపులు ఒక గుణపాఠమని చెప్పకతప్పదు. ఈరోజు ఆ గతి బీఆర్ఎస్ కు పట్టింది. తప్పు మారుతున్న నేతలది కాదు. వారిని ప్రోత్సహించి పార్టీలో చేర్చుకుని పదవులు ఇచ్చిన వారిదే. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వంటి పార్టీలు భవిష?యత్ లోనూ ఇలాంటి ఇబ్బందులే ఎదురవుతాయి. అందుకే రెండు పార్టీలూ కొత్త నాయకత్వాన్ని వెదుక్కోవడం మంచిది. ఎందుకంటే తమకు రాజకీయ బిక్ష ను పెట్టిన పార్టీని యువకులు వదులుకోరు. సీనియర్ నేతలయితేనే ఎక్కువగా పార్టీలు మారుతుంటారు. ఇప్పుడు తెలంగాణలో పార్టీ మారుతున్న వాళ్లంతా సీనియర్ నేతలే. దానం నాగేందర్ కావచ్చు.. కేకే కావచ్చు.. కడియం కావచ్చు.. ఇలా అందరూ అనేక పార్టీలు మారి వచ్చిన వాళ్లే. చంద్రబాబు ఊహించని ట్విస్ట్ కొత్త నాయకత్వాన్ని... అందుకే రానున్న కాలంలో కొత్త నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది. కేవలం డబ్బులుంటేనే సరిపోదు. నిబద్ధత,.. కట్టుబాటు.. నిజాయితీ కూడా అంతే ముఖ్యం. ఇప్పుడు అధికారంలో లేని కేసీఆర్ రానున్న ఐదేళ్లలో సీనియర్ నేతలను పూర్తిగా పక్కన పెట్టాలని పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కొత్త నాయకత్వాన్ని నియోజకవర్గాల్లో ప్రోత్సహిస్తే వారు పార్టీని నమ్ముకుని ఉంటారని భావిస్తున్నారు. ఇప్పటి నుంచే పార్టీ తరుపున పోరాడుతూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుతూ గులాబీ జెండాను ఎగురవేయడానికి వారు పనికొస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఆరంభం నాటి నుంచి అనేక మంది యువకులు పనిచేస్తున్నారు. ఉద్యమంతో కేసీఆర్ తో పాటు పనిచేసిన వారు కూడా ఉన్నారు.వారిని రానున్న ఎన్నికలలో పోటీ చేసేలా ప్రోత్సహించాలని కోరుతున్నారు. యువకులకు పార్టీ పగ్గాలను అప్పగిస్తే నాలుగున్నరేళ్లలో పార్టీలోనూ, ఇటు ప్రజల్లోనూ వారు దూసుకెళతారన్న అభిప్రాయం గులాబీ పార్టీలో వ్యక్తమవుతుంది. ఇప్పుడు వెళ్లలేని, వెళ్లని సీనియర్ నేతలు కూడా కాంగ్రెస్ ద్వారాలు తెరుచుకోకపోవడంతోనే వెళ్లలేదని, ఆ నియోజకవర్గాల్లోనూ కొత్త నాయకత్వానికి బాధ్యతలను అప్పగించాలన్న డిమాండ్ వినపడుతుంది.

# కరువునూ ఆయుధంగా మార్చుకుంటున్న ఇజ్రాయిల్.....!



గాజా : గాజాలో తలెత్తుతున్న కరువు కాటకాలన్నీ కృత్రిమమైనవేనని, దీన్నొక ఆయుధంగా మార్చుకోవాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్ హెచ్చరించారు. ఇజ్రాయిల్ ఉద్దేశ్యం రుజువైతే ఇది యుద్ధ నేరం కిందకు వస్తుందని హై కమిషనర్ వోల్కర్ టర్క్ అన్నారు. గాజాలో అవసరమైన వారికి ఆహార, సహాయ సరఫరాలు అందకుండా చేసే ప్రయత్నాలతో సహా ఈ యుద్ధంలో ఇరు వర్గాలు తమ చర్యలకు బాధ్యతల నుండి తప్పించుకోలేవని అన్నారు. మానవతా సాయం అందచేయడానికి అనేక అవాంతరాలు, అవరోధాలు, ఆంక్షలు వుంటున్నాయని, వాటన్నింటికీ ఇజ్రాయిల్‌నే నిందించాల్సి వుందని తన సహచరులు చెబుతున్నారని అన్నారు. కాగా టర్క్ చేసిన వ్యాఖ్యలను, విమర్శలను ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి నీర్ బర్కత్ తీవ్రంగా విమర్శించారు. ఇవన్నీ పూర్తిగా అర్ధరహితమైనవని అన్నారు. పూర్తి బాధ్యతారాహిత్యమైనవని అన్నారు. గాజాలోని పాలస్తీనియన్లకు సాయం అందడం లేదంటే దాన్ని పంపిణీ చేయంలో విఫలమైన క్యరాజ్య సమితిని అనాలి కానీ ఇజ్రాయిల్‌ను కాదని అన్నారు. కానీ పాలస్తీనాకు మానవతా సాయాన్ని అందించడంలో కీలక మైన పాత్ర పోషించే ఐక్యరాజ్య సమితి శరణార్థుల సహాయ సంస్థ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) టర్క్ వ్యాఖ్యలకు మద్దతిచ్చింది. గాజాలోఓ క్షామ పరిస్థితులు నెలకొనే దిశగా సమయం పరిగెడుతోందని అన్నారు.

# సిరియాపై ఇజ్రాయిల్ దాడులు ఉధృతం



**అలెప్పో :** సిరియాలోని ఉత్తర రాష్ట్రమైన అలెప్పోలో ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో 42మంది మరణించారని సిరియా అధికారిక వార్తా సంస్థ సనా తెలిపింది. వీరిలో ఎక్కువమంది సైనికులే వున్నారు. హిజ్బుల్లా తిరుగుబాటుదారులు ఆరుగురు చనిపోయినట్లు ఓ టివి చానెల్‌లో తెలిపింది. ఈ దాడుల్లో డజన్ల సంఖ్యలో గాయపడినట్లు బ్రిటన్ కేంద్రంగా పనిచేసే సిరియా మానవ హక్కుల కార్యాలయం (ఎస్ఓహెచ్ఆర్) తెలిపింది. అలెప్పోలోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని శుక్రవారం తెల్లవారు జామున 1.45గంటల తర్వాత ఈ దాడులు మొదలైనట్లు సిరియా రక్షణ మంత్రిత్వ శాఖ కార్యాలయం తెలిపింది. అలెప్పో అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఆయుధాల డిపోపైనా ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపింది. ఇజ్రాయిల్ గాజాతో బాటు ఇరాన్ మిత్రదేశమైన సిరియాపై కూడా వరుస దాడులకు దిగుతోంది. గాజా కరువు బారిన పడే పరిస్థితులను నిలువరించాలని, వెంటనే ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని అంతర్జాతీయ న్యాయ స్థానం గురువారం రూలింగ్ ఇచ్చినప్పటికీ ఇజ్రాయిల్ తన ఘర్షణ ధోరణిని విడనాడడం లేదు. హిజ్బుల్లాపై దాడులను కొనసాగిస్తూనే వుంది.

# మరో ఆప్ మంత్రికి ఈడీ సమన్లు....



**న్యూఢిల్లీ :** దేశ రాజధానిలో మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్‌ను కస్టడీలోకి తీసుకోగా.. తాజాగా మరో మంత్రికి సమన్లు జారీ అయ్యాయి. దిల్లీ మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం ఈ రోజే దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ప్రస్తుత కేసు విచారణకు సంబంధించి ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేయనుంది. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హోం, రవాణా, న్యాయ శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ కేసులో మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 1తో ఆయన కస్టడీ ముగియనుంది. ఇటీవల కోర్టు విచారణ సందర్భంగా జడ్జి అనుమతితో సీఎం స్వయంగా తన వాదనలు వినిపించారు.

# “రెడ్ అలెర్ట్” ప్రకటించిన ఐరాస

అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు చేసిన ఏడాదిగా 2023 నిలిచిందని, 2024లో వాతావరణ మార్పులు మరింత జటిలం కానున్నాయని ఐరాస విడుదల చేసిన తాజా “గ్లోబల్ క్లైమేట్ రిపోర్ట్” స్పష్టం చేయడం ఓ ప్రమాద హెచ్చరికగా పరిగణించాలి. ఐరాసకు చెందిన ‘ప్రపంచ వాతావరణశాస్త్ర సంస్థ (వరల్డ్ మెటీరాలజీ ఆర్గనైజేషన్, డబ్ల్యూఎంఓ)” విడుదల చేసిన నివేదికలో క్రమంగా హరిత గృహ వాయువులు, సముద్ర జల ఉపరితల ఉష్ణోగ్రతలు, సముద్ర మట్టాలు, ఆర్కిటిక్/అంటార్కిటిక్ మంచు కొండలు కరగడం, కార్చిచ్చులు, తీవ్ర వరదలు, సైక్లోన్స్ లాంటివి విపరీతంగా పెరగడంతో మానవాళితో పాటు ప్రాణికోటి మనుగడ కూడా ప్రశ్నార్థకం కానుందనే నివేదిక బహిర్గత పరిచిన కఠిన వాస్తవాలు మనల్ని భయకంపితులను చేస్తున్నది. ప్రతికూల వాతావరణ మార్పుల ఫలితంగా అనేక ఇతర అవాంఛనీయ మార్పులు చోటు చేసుకున్నాయని నివేదిక స్పష్టం చేస్తున్నది. మానవ ప్రమేయ వాతావరణ ప్రతికూల మార్పులతో 2023లో ఇండియాతో పాటు ఆసియా ఖండ దేశాలు అత్యధిక ఉష్ణోగ్రతలు, వడగాలులు, కరువులు, వల విపత్తులు నమోదు చేసుకున్నాయని డబ్ల్యూఎంఓ నివేదిక స్పష్టం చేస్తున్నది. 174 ఏండ్ల (1850 నుంచి) తర్వాత అత్యధిక వాతావరణ ఉష్ణోగ్రతలు నమోదు చేసుకున్న ఏడాదిగా 2023 నిలిచిందని పేర్కొన్నారు. పునరుత్పాదక శక్తి ఉత్పత్తులు పెరగడంతో కొంత ఊరట కలిగినా 2023 మధ్య మాసాల్లో లా నినో నుంచి ఎల్ నినో స్థితులు రావడంతో 2022 నుంచి 2023 వరకు ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడం రికార్డు కావడం గమనించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గడం, రుతుపవనాలు ఆలస్యంగా రావడం గమనించారు. డెన్మార్క్‌కు చెందిన కోపన్‌హాగన్‌లో ఇటీవల జరిగిన కోప్-28 సదస్సులో కూడా 40 దేశాలకు చెందిన మినిస్టర్లు పాల్గొని తగు సూచనలు, ప్రణాళికలు ప్రకటించడం ముదావహం. నేడు నెలకొన్న ప్రతికూల వాతావరణ మార్పుల మూలంగా 2025, 2100 మధ్య 1,266 ట్రిలియన్ యూఎస్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లనుందనే హెచ్చరికను కూడా చేస్తున్నారు. ఏప్రిల్ 2023లో భారత్‌తో పాటు బంగ్లాదేశ్ ప్రాంతాల్లో తీవ్రమైన వడగాలులు వీచాయని, జూన్ 2023 నాటికి దక్షిణ భారత ద్వీపకల్పం గతంలో లేని విధంగా అధిక ఉష్ణోగ్రతలను నమోదు చేసుకుందని నివేదిక తెలిపింది. కొన్ని వందల ఏండ్ల అనంతరం జూలై 03, 2023 రోజున ప్రపంచంలోనే అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు కావడం గమనించారు. 2023లో ప్రపంచ సగటు ఉపరితల ఉష్ణోగ్రతలు 1.45 డిగ్రీల పెరుగుదల చూపాయని, 2015 - 23 మధ్య అత్యధిక వేడిని చవిచూచాయని, సముద్ర ఉపరితలాలు అధిక వేడిని అనుభవించాయని, రికార్డు స్థాయిలో సముద్ర ఉపరితలాల పెరుగుదల జరిగిందని, పెరిగిన వేడికి దాదాపు 40 ప్రపంచవ్యాప్త మంచు కొండలు కరగడం జరిగిందనే కఠిన వాస్తవాలను నివేదిక బహిర్గతం చేసింది. 2022-23లో గ్రీన్ హౌజ్ వాయువులైన కార్బన్ డై ఆక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్‌ల గాఢతలు విపరీతంగా పెరిగి ఉష్ణోగ్రతలు పెరగడానికి ఊతం ఇచ్చాయని తెలిపారు. తీవ్రమైన వాతావరణ ప్రతికూల మార్పుల కారణంగా 2023లో 78 దేశాలకు చెందిన 333 మిలియన్ల ప్రపంచ జనాభా ఆహార అభద్రత చట్రంలో నలిగి పోయారని తెలుస్తున్నది. వాతావరణ ఉష్ణోగ్రతల పెరుగుదల 1.5 డిగ్రీలు దాటితే సముద్ర మట్టాలు పెరగడం, శాశ్వత మంచు కొండలు కరగడం, జీవ వైవిధ్యానికి తూట్లు పడడం, నీటి కోరి ఏర్పడడం, విపరీత వాతావరణ మార్పులు చోటు చేసుకోవడం, ఆహార కొరత ఏర్పడడం జరుగుతుందని గమనించాలి. ఇలాంటి వాతావరణ ప్రతికూలతలకు విరుగుడుగా హరిత గృహ వాయువుల విడుదలను కట్టడి చేయడానికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడంతో పాటు హరిత క్షేత్రాలను పెంచడం, పునరుత్పాదక తరగని ఇంధనాల వినియోగాన్ని పెంచడం, జీవ వైవిధ్యతను కాపాడడం, కార్బన్ ఉద్గారాలను జీరో స్థాయికి తగ్గించడం అత్యవసరమని గమనించి ప్రపంచ దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు ప్రతిన బూనడం జరగాలి. 2023లో పునరుత్పాదక శక్తి ఉత్పత్తి 50 శాతం పెరిగిందని, కోప్-28 సదస్సు సిఫార్సు మేరకు 2030 నాటికి తరగని పునరుత్పాదక శక్తి ఉత్పత్తిని మూడు రెట్ల పెంచుతూ 11,000 గిగావాట్స్ వరకు చేర్చాలని నివేదిక అనివార్య సూచిస్తున్నది. గత ఐదు దశాబ్దాలు జరుగుతున్న పర్యావరణ విధ్వంసాలను గమనిస్తున్న ప్రపంచ దేశాలు తమ తాత్కాలిక లాభాల వేటలో కళ్లు మూసుకొని తమకు పట్టనట్లు వ్యవహరించడంతో రాబోయే తరాల ఉనికి పెనం లాంటి పొయ్యిలో పడినట్లు అవనున్నదని ఐరాస “వాతావరణ రెడ్ అలెర్ట్” జారీ చేయడం మనందరి భయానికి కారణం అవుతున్నది. 2023 నమోదు చేసుకున్న తీవ్రమైన వడగాలులు 2024లో మరింత పెరగవచ్చని కూడా నిపుణులు పేర్కొనడం సామాన్యులను కలవర పెడుతున్నది. ఇప్పటికైనా పరిస్థితులను ఆకళింపు చేసుకొని ‘‘మనం కూర్చున్నా కొమ్మను మనవే నరుక్కోకుండా”, భవిష్యత్తు తరాలకు ఆస్తి కన్న మిన్న అయిన ఆరోగ్యకర వాతావరణాన్ని అందించే పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో మనమందరం సమిధలుగా మారి, రేపటి తరానికి అమూల్యమైన జీవించే చల్లని వాతావరణాన్ని బహుకరిద్దాం. ఐరాసకు చెందిన ‘ప్రపంచ వాతావరణశాస్త్ర సంస్థ (వరల్డ్ మెటీరాలజీ ఆర్గనైజేషన్, డబ్ల్యూఎంఓ)” విడుదల చేసిన నివేదికలో క్రమంగా హరిత గృహ వాయువులు, సముద్ర జల ఉపరితల ఉష్ణోగ్రతలు, సముద్ర మట్టాలు, ఆర్కిటిక్/అంటార్కిటిక్ మంచు కొండలు కరగడం, కార్చిచ్చులు, తీవ్ర వరదలు, సైక్లోన్స్ లాంటివి విపరీతంగా పెరగడంతో మానవాళితో పాటు ప్రాణికోటి మనుగడ కూడా ప్రశ్నార్థకం కానుందనే నివేదిక బహిర్గత పరిచిన కఠిన వాస్తవాలు మనల్ని భయకంపితులను చేస్తున్నది.

# పెదాలు నల్లగా మారుతున్నాయా......




చాలామంది యువత ఆరోగ్యం పై, అందంపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తుంటారు. అందులో భాగంగానే తమజుట్టుకు, ముఖం అందంగా కనిపించేందుకు ఆముదం రాసుకుంటుంటారు. అంతే కాదు కొంత మంది ఆ నూనెను ఆహారంలో కూడా చేర్చుకుంటారు. ఈ ఆముదంలో అనేక ఔషధ గుణాలు, పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఒమేగా 6, 9 వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఇందులో ఉంటాయి. విటమిన్ ఇ పుష్కలంగా ఉండటం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా ఆముదంలో ఉన్నాయి. ఈ నూనెను ఆహారంలో చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అలాగే జీర్ణక్రియను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ నూనెను రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల అలర్జీలు, మొటిమలు, మచ్చలు, మొదలైన సమస్యలు దూరమవుతాయి. మీరు ప్రతిరోజూ మీ పెదవుల పై ఆముదం నూనెను రాసుకుంటే, అది మీ పెదాలను మృదువుగా, గులాబీ రంగులో మార్చడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఆముదం రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు.. పెదవుల పిగ్మెంటేషన్ పోతుంది. చనిపోయిన చర్మం క్లియర్ అవుతుంది. పెదవుల పొడిబారితనం పోతుంది. పెదవులు సహజంగా తేమగా, హైడ్రేటెడ్ గా ఉంటాయి. పగిలిన పెదాలను వదిలించుకోవాలి. పెదాల నల్లని సమస్య దూరమవుతుంది. క్రమంగా పెదవులు సహజంగా గులాబీ రంగులోకి మారతాయి. పెదవుల పై ఆముదం ఎలా రాయాలి.. పెదాలను సహజంగా గులాబీ రంగులోకి మార్చడానికి మీరు నేరుగా ఆముదం నూనెను అప్లై చేయవచ్చు. దీని కోసం ఒకటి లేదా రెండు చుక్కల ఆముదం తీసుకుని, దానితో మీ పెదాలను మసాజ్ చేయండి. మీరు దీన్ని ప్రతిరోజూ ఉదయం ఇంటి నుండి బయలుదేరే ముందు, రాత్రి పడుకునే ముందు మీ పెదవుల పై రాయాలి. మీకు కావాలంటే మీరు సహజ పదార్థాల సహాయంతో ఇంట్లోనే కాస్టర్ ఆయిల్ లిప్ బామ్‌ను తయారు చేసుకోవచ్చు. దీని కోసం, ముందుగా పాన్‌లో షియా బటర్‌ను కరిగించాలి. ఆపై గ్యాస్‌ను ఆపివేయాలి. అది కరిగిన తర్వాత ఒక చెంచా ఆముదం, తేనె, మీకు నచ్చిన ఏదైనా నూనెను జోడించండి.

## వ్యాధులకు కారణం అవుతున్న టీ, బిస్కెట్..



ఉదయం అయ్యిందంటే చాలు ప్రతి ఒక్కరు టీ తాగుతుంటారు. తెల్లవారు జామునే టీ తాగనిదే కొందరికి ఆ రోజే గడవనట్లే అనిపిస్తుంది అంటుంటారు. అంటే అంత ఇష్టంగా టీ తాగుతారు. అయితే టీలో బిస్కెట్ వేసుకోవడం చాలా మందికి ఇష్టం ఉంటుంది. అందుకే చాలా మంది టీలో బిస్కెట్ వేసుకుని తింటూ ఉంటారు. కానీ టీలో బిస్కెట్ తినడం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. టీలో బిస్కెట్ వేసుకొని తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే బిస్కెట్‌లో సోడియం, చక్కెర అధికంగా ఉంటుంది. అందువల్ల టీలో బిస్కెట్స్ తినడం వలన బ్లడ్‌లో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. కాబట్టి థైరాయిడ్, మధుమేహం వ్యాధి గ్రస్తులు అస్సలే టీతో పాటు బిస్కెట్ తినకూడదంట. అంతే కాకుండా బిస్కెట్స్ రోజూ తినడం వలన జీర్ణ వ్యవస్థ సరిగా ఉండదంట. ఇది గుండెకు హాని చేయడం, కొలెస్ట్రాలను పెంచుతుంది. అంతే కాకుండా మలబద్ధకం వచ్చే సమస్య ఉంటుంది.

## వేసవిలో పుచ్చకాయను తెగ తినేస్తున్నారా.....



పుచ్చకాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఇందులో 90 శాతం నీరు ఉంటుంది. పుచ్చకాయ వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. అంతేకాకుండా వీటివల్ల ఎన్నో రకాల లాభాలు కూడా ఉన్నాయి. అయితే పుచ్చకాయలు మనకు ఎక్కువగా వేసవిలో లభిస్తూ ఉంటాయి. అందుకే వేసవి కాలంలో పుచ్చకాయను ఎక్కువగా తింటూ ఉంటారు. పుచ్చకాయ తినడం వల్ల విటమిన్స్ మినరల్స్ శరీరానికి అందుతాయి. ఇందులో ఉండే పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు డీహైడ్రేషన్ నుంచి కాపాడతాయి. అదేవిధంగా చర్మాన్ని పొడిబారకుండా హైడ్రేట్ గా ఉండేలా చేస్తుంది. అయితే వేసవి కాలంలో పుచ్చకాయ తినడం మంచిది అని చాలామంది తెగ తినేస్తూ ఉంటారు. మరి పుచ్చకాయను ఎక్కువగా తింటే ఏం జరుగుతుంది? వేసవిలో తినడం వల్ల ఇలాంటి ప్రయోజనాలు కలుగుతాయి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. వేసవి తాపం నుంచి రక్షించే పండ్లలో పుచ్చకాయ మొదటి స్థానంలో ఉంటుంది. చల్లదనంతో పాటు, తాజాగా తినగలిగే పండు ఇది. ఇందులో చాలా పోషకాలు ఉంటాయి. వీటి విత్తనాలు కూడా చాలా రకాల ప్రయోజనాలను చేకూరుస్తాయి. పుచ్చపండుతో పాటు గింజలను తినడం వల్ల అనేక రకాలైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అతిదాహం, చెమట ద్వారా వచ్చే ఖనిజ లవణాల లోపాలను పుచ్చకాయ తగ్గిస్తుంది.

## తమలపాకు తులసి గింజలను కలిపి తింటే



మామూలుగా చాలామంది ఈ తమలపాకు తినే అలవాటు ఉంటుంది. ఈ తమలపాకుని పాన్ బీడా, పాన్, ఇంకా కొన్ని కొన్ని పదార్థాల ద్వారా తమలపాకులు తీసుకుంటూ ఉంటారు. తమలపాకును తినడానికి ఇష్టపడేవారు తమలపాకు, జర్దా, సున్నం కలిపి తింటే ఆరోగ్యానికి చాలా హానికరం. అయితే ప్రతి నాణేనికి రెండు వైపులా ఉన్నట్టుగానే తమలపాకు తినడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. తమలపాకు లోని ఆస్ట్రింజెంట్ ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గిస్తుంది. తమలపాకులు, తులసి గింజలను కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. తమలపాకులు, తులసి గింజలను కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది అనేక విధాలుగా ఇన్ఫెక్షన్లతో పోరాడడంలో సహాయపడుతుంది. తమలపాకులు, తులసి గింజలను కలిపి తీసుకోవడం వల్ల శరీరంలోని అనేక రకాల బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది. వాతావరణంలో మార్పు కారణంగా శరీరంలో అనేక రకాల సమస్యలు మొదలవుతాయి. ఈ సమస్యలలో జలుబు, దగ్గు కూడా ఒకటి. జలుబు అనేది ఒక సాధారణ అనారోగ్య సమస్య. కానీ కరోనా వైరస్ తర్వాత ఈ వ్యాధి సాధారణమైనది కాదు. అటువంటి పరిస్థితిలో తమలపాకులు, తులసి గింజలతో కలిపి తింటే చక్కటి ఫలితం ఉంటుంది. ఇది జలుబు, దగ్గు సమస్యను దూరం చేస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల గొంతు నొప్పి, దృఢత్వం నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ తమలపాకుపాటు తులసి గింజలను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ కూడా బలంగా ఉంటుంది. దీంతో పొట్ట సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి గింజలను తమలపాకులతో కలిపి తీసుకుంటే మలబద్ధకం, గ్యాస్ సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. తమలపాకులు, తులసి గింజలు కలిపి తీసుకోవటం వల్ల చిగుళ్ల వాపు, దంతాల పసుపు నుండి కూడా ఉపశమనాన్ని అందిస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు చిగుళ్లలో వాపు, గడ్డలు, రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తాయి. చాలా సార్లు నోటి నుండి దుర్వాసన సమస్య ఉంటుంది. ఈ దుర్వాసన చాలాసార్లు బ్రష్ చేసినా, కడిగినా పోదు. అయితే తమలపాకులో తులసి గింజలు వేసి క్రమం తప్పకుండా తీసుకుంటే నోటి దుర్వాసన సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.


## బీరకాయను అవాయిడ్ చేస్తున్నారా...?



మన వంటింట్లో దొరికే కూరగాయలలో బీరకాయ కూడా ఒకటి. ఈ బీరకాయను ఉపయోగించి ఎన్నో రకాల రెసిపీలు తయారు చేస్తూ ఉంటారు.. అయితే కొందరు బీరకాయను లొట్టలు వేసుకొని తింటే, మరికొందరు అసలు బీరకాయ తినడానికి ఇష్టపడరు. ఇందులో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి అత్యధిక నీటిశాతం కలిగిన బీరకాయను ఎండాకాలంలో తింటే చాలా మంచిది. మరి కేవలం ఇవి మాత్రమే కాకుండా ఎండాకాలంలో బీరకాయలు తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. బీరకాయ అనేది పోషకాలతో నిండిన కూరగాయ. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు దాగున్నాయి. ఇవి మన శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా అవసరం. బీరకాయ ముఖ్యంగా తక్కువ కేలరీలు కలిగి ఉండటంతో పాటు శక్తి వనరు. ఇది అధిక మొత్తంలో నీరు, ఫైబర్ కలిగి ఉంటుంది. ఇది ఆహారాన్ని నిల్వ చేయడంలో సహాయపడుతుంది. ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అందువల్ల, బీరకాయ కూరగాయ బరువు నియంత్రణకు గొప్ప ఎంపికగా పరిగణిస్తారు. బీరకాయలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది తిన్న తర్వాత, సాధారణంగా గ్యాస్ లేదా అజీర్ణం గురించి ఆందోళన ఉండదు. బీరకాయలో పెద్ద మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరంగా పరిగణిస్తారు. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. ఇంకా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే బీరకాయ పేగులను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. బీరకాయ పేగులను శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక లక్షణాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ ఎ, ఫైబర్ ఉన్నాయి. ఇది పొట్టను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మరి ఇన్ని ప్రయోజనాలు ఉన్న బీరకాయను అవాయిడ్ చేస్తుంటే వెంటనే తినడం మొదలు పెట్టండి.

## తులసి ఆకులని తింటే న్ని రకాల లాభాలా?

హిందూ సాంప్రదాయంలో తులసి మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. తులసి మొక్కలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తులసి మొక్క మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. తులసిలో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, మెగ్నీషియం, సోడియం, ఆస్కార్బిక్ ఆమ్లం, కార్బోహైడ్రేట్స్ ఉన్నాయి. వీటి వల్ల రక్త వృద్ధి, గుండెకు బలం, ఎముకలు గట్టితనం, గుండెపోటు రాకుండా గాయాలు మానేందుకు చర్మ సౌందర్యానికి అవయువాల పెరుగుదలకి ,గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకు ఈ తులసి ఆకులు ఉపయోగపడతాయి. అందుకే వైద్యులు తరచుగా తులసి కషాయం తులసి ఆకులను తీసుకోవాలని చెబుతూ ఉంటారు. అయితే మరి పరగడుపున ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి ఆకులను తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఉదయాన్నే తులసి ఆకులను నమలడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎందుకంటే ఈ రోజుల్లో కొలెస్ట్రాల్‌తో బాధపడేవారు చాలా మంది ఉన్నారు. శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోతే ప్రమాదం ఉంటుంది. అలాగే ఈ రోజుల్లో మధుమేహంతో బాధపడేవారు చాలా మంది ఉన్నారు. మధుమేహం ఉన్నవారికి కొలెస్ట్రాల్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి అంటే వారు ఉదయాన్నే తులసి ఆకులను నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. ఇది దయాబెటిస్ వారికి




ఎంతో మేలు చేస్తుంది. ఇక నోటి దుర్వాసనతో బాధపడేవారు తులసి ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. నోటి దుర్వాసన, చిగుళ్ల నుంచి రక్తం కారడం వంటి నోటి సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి ఆకులను తినడం వల్ల రోగ నిరోధ శక్తి పెరుగుతుంది. దీంతో మీరు అనేక తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, వ్యాధుల బారిన పడకుండా నివారించవచ్చు. అంతేకాకుండా మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుంది. తులసి ఆకులను నమలడం వల్ల మూత్రపిండాల పనితీరు సైతం మెరుగు పడుతుంది. కిడ్నీ సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. అలాగే రక్తం శుద్ధి అవుతుంది. ఇది మొటిమలు, మొటిమల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అందుకే వైద్యులు తరచుగా తులసి కషాయం తులసి ఆకులను తీసుకోవాలని చెబుతూ ఉంటారు.

## బెండకాయ వల్ల కలిగే ప్రయోజనాలు



మన వంటింట్లో దొరికే కూరగాయలలో బెండకాయ కూడా ఒకటి. బెండకాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. కొందరు బెండకాయ నువ్వు ఇష్టంగా తింటే మరికొందరు తినడానికి కూడా ఇష్టపడరు. ఇక బెండకాయతో మనం ఎన్నో రకాల రెసిపీలు ట్రై చేస్తూనే ఉంటాం. ఈ బెండకాయలు మనకు సీజన్ తో సంబంధం లేకుండా అన్ని కాలాలలో విరివిగా లభిస్తూ ఉంటాయి. బెండకాయ తింటే మధుమేహం అదుపులో ఉండటంతో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పోషకాలతో నిండిఉండే బెండ కాయలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. అంతేకాకుండా ఈ బెండకాయ వల్ల ఇంకా ఎన్నో రకాల అద్భుతమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయి. వాటి గురించి తెలిస్తే తినకుండా అసలు ఉండలేరు. బెండకాయలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. అలాగే ఫైబర్ అధికంగా ఉంటుంది. బెండకాయలో ఉండే గ్లైసెమిక్ రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. బెండకాయలో ఉండే ప్రొటీన్ శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రొటీన్లు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. తగినంత ప్రొటీన్ తీసుకుంటే అది దీర్ఘకాలం మధుమేహ నియంత్రణకు ఉపకరిస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. బెండకాయ తినడం ద్వారా శరీరంలోని ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గుతుందట. బెండకాయలోని ఫైబర్, పెక్టిన్ ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఊబకాయంతో బాధపడే వారు తరుచుగా బెండకాయ తింటే మంచిదట. బెండకాయ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుందట. బెండకాయలో క్యాన్సర్ తగ్గించే ఔషధ గుణాలు ఉంటాయట. బెండకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ కారక ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా పనిచేస్తాయి. బెండకాయలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. గర్భంతో ఉన్న మహిళలకు ఫోలిక్ యాసిడ్ చాలా ముఖ్యమైన అంశం, బెండకాయలలో ఉండే ఫోలేట్ తల్లి, బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పలు అధ్యయనాలు వెల్లడయింది. బెండకాయ తింటే జీర్ణక్రియ శక్తి పెరుగుతుంది. బెండకాయ లోని తేమజిగురు వల్ల కొంచం తిన్న వెంటనే కడుపు నిండుతుందట. బెండకయ మూత్రవిసర్జనకారిగా పనిచేస్తుందట. బెండకాయ ఎక్కువగా తినే వ్యక్తులు హైడ్రేటెడ్ గా ఉండటానికి ఉపయోగపడుతుంది.



# 'మహానటి' ప్రయోగం నిర్ణయం కరెక్టేనా..?

**గత ఏడాది మహేష్ బాబుకు జోడీగా సర్కారు వారి పాట సినిమాలో నటించిన కీర్తి సురేష్ కోలీవుడ్ లో పలువురు స్టార్ హీరోల సినిమాల్లో నటించింది.**

మహానటి సినిమా తో పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్. ఆ సినిమా తర్వాత ఎన్నో లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేసిన కీర్తి సురేష్ కమర్షియల్ సినిమాల్లో కూడా నటించింది. సూపర్ స్టార్ హీరోల సినిమాల్లో నటించిన కీర్తి సురేష్ చిన్న హీరోలకు కూడా జోడీగా నటించింది.గత ఏడాది మహేష్ బాబుకు జోడీగా సర్కారు వారి పాట సినిమాలో నటించిన కీర్తి సురేష్ కోలీవుడ్ లో పలువురు స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. ఇలాంటి సమయంలో టాలీవుడ్ లో ఈమె ఇప్పుడిప్పుడే హీరోగా అడుగులు వేస్తున్న సుహాస్ కి జోడీగా నటించేందుకు కమిట్ అవ్వడం చాలా మందికి ఆశ్చర్యంను కలిగిస్తోంది.కలర్ ఫోటో తో హీరోగా మంచి గుర్తింపు దక్కించుకున్న సుహాస్ ఆ తర్వాత చేసిన సినిమాలతో హీరోగా పర్వాలేదు అనిపించుకున్నాడు. అలాంటి సుహాస్ తో ఉప్పు కప్పురంబు అనే విభిన్నమైన కామెడీ ఎంటర్ టైనర్ ను చేసేందుకు కీర్తి సురేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఉప్పు కప్పురంబు సినిమాలో కచ్చితంగా కీర్తి సురేష్ పాత్ర డామినేషన్ ఉంటుంది. అయినా కూడా సుహాస్ వంటి చిన్న హీరో తో జత కట్టడం అనేది చాలా పెద్ద సాహసం అంటూ స్వయంగా ఆమె అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు.ఈ విషయమై సోషల్ మీడియాలో రకరకాలుగా ప్రచారం జరుగుతుంది. నటి అన్నప్పుడు అన్ని రకాల సినిమాలు చేయాలి, అన్ని రకాల కథలను చేయాలి. ఇక నటిగా నిరూపించుకునేందుకు కాన్సెప్ట్ ను చూడాలే కానీ అందులో నటిస్తున్న నటీ నటులను కాదు. కనుక కీర్తి సురేష్ నిర్ణయం కరెక్టే అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి మీ అభిప్రాయం ఏంటి...?



# బికినీలో జల కన్యను చూశారా

నిఖిల్ హీరోగా నటించిన సూర్య వర్సెస్ సూర్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఉత్తరాది ముద్దుగుమ్మ త్రిధా చౌదరినిఖిల్ హీరోగా నటించిన సూర్య వర్సెస్ సూర్య సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ఉత్తరాది ముద్దుగుమ్మ త్రిధా చౌదరి. ఈ అమ్మడు ఆ తర్వాత మనసుకు నచ్చింది సినిమాలో కూడా నటించింది. అయితే టాలీవుడ్ లో హీరోయిన్ గా ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కలేదు. సినిమాల్లో స్టార్ డమ్ దక్కించుకోలేక పోయినా కూడా సోషల్ మీడియా ద్వారా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లో నిలుస్తూనే ఉంది. తాజాగా మరోసారి అందాల వీడియోను షేర్ చేసి చూపు తిప్పుకోనివ్వడం లేదు. జల కన్య మాదిరిగా అందాల త్రిధ చౌదరి సోషల్ మీడియాలో ఈవీడియోను షేర్ చేసింది. బికినీలో జలకాలాడుతూ ఉన్న త్రిధ వీడియోను నెటిజన్స్ అలా చూస్తూనే ఉండి పోతున్నారు. దాంతో ఈ వీడియో నెట్టింట వైరల్ అయ్యి మరోసారి త్రిధ గురించిన చర్చ జరుగుతోంది.అందాల ఆరబోత ఫోటోలు మరియు వీడియోలు షేర్ చేయడం ద్వారా మళ్లీ సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు దక్కించుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవలే ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరిపింది. త్వరలోనే ఏదో ఒక సినిమాకు కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయట.

# సామ్ సైలెంట్ గా అక్కడికి షిఫ్ట్ అవుతుందా...?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అనారోగ్య సమస్యల కారణంగా ఏడాది పాటు సినిమాలకు, షూటింగ్స్ కు బ్రేక్ తీసుకున్న విషయం తెల్సిందే. గత ఏడాది నుంచి విశ్రాంతి తీసుకుంటూ విదేశాల్లో చక్కర్లు కొడుతున్న సమంత తిరిగి షూటింగ్స్ కు హాజరు అయ్యేందుకు రెడీ అవుతున్నట్లు ఆమె సన్నిహితుల ద్వారా తెలుస్తోంది.సమంత ఇప్పటికే నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ విడుదలకు సిద్ధం అవుతోంది. ఆ వెబ్ సిరీస్ తర్వాత హిందీలో వరుసగా సమంత సినిమాలు చేసేందుకు గాను రెడీ అవుతుందని వార్తలు వస్తున్నాయి. ముంబై లో సమంత ప్రస్తుతం ఒక మంచి ఇంటిని కొనుగోలు చేయడం లేదా అద్దెకు తీసుకోవడం కోసం సెర్చింగ్ లో ఉందటముంబైకి చెందిన ఆమె సన్నిహితులు ఇంటి విషయంలో ఆమెకు సహాయం చేస్తున్నారు. సౌత్ లో ఆమె ఓకే అనాలే కానీ ఒకే సారి నాలుగు అయిదు ఆఫర్లు వస్తాయి. కానీ సామ్ మాత్రం సైలెంట్ గా ముంబై చెక్కేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె సన్నిహితులు మాట్లాడుకునే విషయాలను బట్టి అర్థం అవుతుంది.పర్సనల్ ప్రాబ్లమ్స్ మరియు బాలీవుడ్ లో దక్కిన గుర్తింపు కారణంగా ఇకపై పూర్తిగా హిందీ సినిమా ఇండస్ట్రీలోనే సినిమాలు చేయాలనే నిర్ణయానికి సమంత వచ్చిందనే టాక్ వినిపిస్తుంది. అయితే సామ్ నటించిన ప్రతి హిందీ సినిమా కూడా సౌత్ లోని అన్ని భాషల్లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలుగు మరియు తమిళంలో స్టార్ స్టేటస్ ఉన్న సమంత ఇక్కడి ఆఫర్లను తిరస్కరించడం విడ్డూరంగా ఉందంటూ కొందరు విమర్శలు చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం ఆమె బాలీవుడ్ కి పరిమితం అవ్వడం ఏమాత్రం కరెక్ట్ కాదంటూ సూచిస్తున్నారు. సమంత మాత్రం ఇప్పటి వరకు అఫిషియల్ గా ఏ విషయాన్ని వెల్లడించలేదు.

# అమ్మడి కష్టాన్ని దర్శకులు గుర్తించాలి..!

సక్సస్ కొడుతున్న హీరోయిన్స్ కు వరుస ఆఫర్లు రావడం పెద్ద కష్టమేమి కాదు. ఆ హిట్ జోష్ ఆటోమేటిక్ గా అవకాశాలను తెచ్చిపెడతాయి. కానీ ఒక్కసారి ఫ్లాప్ ఫేస్ చేస్తే మాత్రం దాన్ని దాటి ఆఫర్లు రావాలంటే మాత్రం చాలా కష్టం. హిట్లు కొడుతున్నప్పుడు ఎలా అయితే ఎంకరేజ్ చేస్తారో ఫ్లాపులు వస్తుంటే అంత నిరుత్సాహ పరుస్తారు. అసలే తక్కువ కెరీర్ స్పాన్ ఉన్న హీరోయిన్స్ ఈ విషయంలో చాలా అలర్ట్ గా ఉండాల్సి ఉంటుంది. తెలుగులో మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి ఆ తర్వాత వరుస వరుస ఫ్లాపులు ఖాతాలో వేసుకున్న కృతి శెట్టి పరిస్థితి అలానే ఉంది.ఉప్పెనతో తెరంగేట్రం చేసిన అమ్మడు ఆ సినిమాతో యూత్ ఆడియన్స్ మనసులు దోచేసింది. ఇండస్ట్రీకి మరో స్టార్ హీరోయిన్ వచ్చేసిందని అనుకున్నారు. ఆ సినిమా టైం లో కృతి శెట్టి కనబడితే చాలు సోషల్ మీడియా అంతా ఒక రేంజ్ లో హడావిడి కనిపించేది. ఉప్పెన తర్వాత చేసిన రెండు సినిమాలు కూడా పర్వాలేదు అనిపించాయి. కానీ ఆ తర్వాతే మొదలైంది అసలు సినిమా.. వరుస ఫ్లాపులు అమ్మడి గ్రాఫ్ పడిపోయేలా చేశాయి.




# ‘ఎక్స్’లో మస్క్ ఆఫర్లు.. ఇలా ప్రీమియం ఫీచర్ల యాక్సెస్ ఫ్రీ.. కారణమిదేనా..?!

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్ (మాజీ ట్విట్టర్)’ యూజర్లకు, ఆ సంస్థ అధినేత ఎలన్ మస్క్ తీపి కబురందించారు. 2500కి పైగా వెరిఫైడ్ ఫాలోవర్లు ఉన్న ‘ఎక్స్’ ఖాతాలకు ఉచితంగా ప్రీమియం సేవలు అందిస్తామన్నారు. 5000 మందికి పైగా ఫాలోవర్లు గల ‘ఎక్స్’ యూజర్లకు ఉచితంగా ప్రీమియం ప్లస్ సేవలు అందుబాటులోకి తెస్తామని ‘ఎక్స్ (మాజీ ట్విట్టర్)’ వేదికగా తెలిపారు. కంటెంట్ క్రియేటర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లకు మెరుగైన ఫీచర్లు అందించడానికే ఎలన్ మస్క్ ఈ ఫెసిలిటీని కల్పించారని సమాచారం. ఇప్పటికే ‘ఎక్స్’ తన యూజర్లకు ప్రీమియం, ప్రీమియం ం ఫీచర్లు అందిస్తున్నది. యూజర్ల సబ్ సబ్ స్క్రిప్షన్ ప్లాన్ మేరకు ప్రీమియం ప్లస్ యూజర్లు ప్రకటనల్లేకుండా ‘ఎక్స్’ ఖాతా పొందడంతోపాటు పోస్ట్ చేసిన గంటలోపు సదరు ట్వీట్ ఎడిట్ చేయొచ్చు. 25 వేల అక్షరాల వరకూ పోస్ట్ చేయొచ్చు. ప్రీమియం, ప్రీమియంం సబ్ స్క్రిప్షన్ గల యూజర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ (ఎక్స్ఏఐ’ డెవలప్ చేసిన ఏఐ చాట్ బోట్ గ్రోక్(%+తీశీ\%)’ను యాక్సెస్ చేయొచ్చు. ఇప్పటి వరకూ నెలకు రూ.1300 పే చేసే ప్రీమియం ప్లస్ యూజర్లకే గ్రోక్ ఫీచర్ యాక్సెస్ అవకాశం ఉండేది. ఇన్ స్టాగ్రామ్, యూ–ట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న నేపథ్యంలో యూజర్లను ఆకర్షించడానికి ప్రీమియం, ప్రీమియంం సబ్ స్క్రైబర్లకు ఈ ఫీచర్లను యాక్సెస్ చేసుకునే సౌకర్యం కల్పించాలని ఎలన్ మస్క్ నిర్ణయించినట్లు సమాచారం.

ఇటీవలి కాలంలో ఎక్స్ (ట్విట్టర్) వాణిజ్య ప్రకటనల ఆదాయం తగ్గుతున్నట్లు, రోజురోజుకు ‘ఎక్స్’ యూజర్లు తగ్గిపోతున్నట్లు వార్తలొచ్చిన నేపథ్యంలో ఎలన్ మస్క్ నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. ఇప్పటికే ‘ఎక్స్’ తన యూజర్లకు ప్రీమియం, ప్రీమియం ం ఫీచర్లు అందిస్తున్నది. యూజర్ల సబ్ సబ్ స్క్రిప్షన్ ప్లాన్ మేరకు ప్రీమియం ప్లస్ యూజర్లు ప్రకటనల్లేకుండా ‘ఎక్స్’ ఖాతా పొందడంతోపాటు పోస్ట్ చేసిన గంటలోపు సదరు ట్వీట్ ఎడిట్ చేయొచ్చు. 25 వేల అక్షరాల వరకూ పోస్ట్ చేయొచ్చు.



## చిన్న టౌన్లలో వర్కర్లకు ఫుల్ గిరాకీ



**న్యూఢిల్లీ :** చిన్న పట్టణాల్లో ఉద్యోగ నియామకాలు ఊపందుకున్నాయి. వేసవి మొదలవడంతో ఏసీలు, కూలర్లు వంటి కూలింగ్ అప్లియెన్స్‌లకు డిమాండ్ పెరిగింది. ఫలితంగా కన్జ్యూమర్ డ్యూరబుల్ కంపెనీలు పార్ట్ టైమ్ వర్కర్లను నియమించుకోవడం పెంచాయి. స్టాఫింగ్ కంపెనీలు టీమ్‌లీజ్ సర్వీసెస్, మ్యాన్‌పవర్ గ్రూప్‌ల ప్రకారం, కిందటేడాదితో పోలిస్తే ఈసారి టైర్ 2,3 సిటీల్లో హైరింగ్ యాక్టివిటీ 30 శాతం పెరిగింది. వైజాగ్, గుంటూరు, నెల్లూరు, కోయంబత్తూర్, కటక్, మదురై, పానిపట్, వారణాసి, రాయ్‌పూర్, నాగ్‌పూర్, జైపూర్, పాట్నా, కాలికట్ వంటి సిటీలలో వర్కర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. పెద్ద కంపెనీలు తమ విజినెస్‌ను విస్తరించడంపై ఫోకస్ పెట్టాయి. టైర్ 2,3 సిటీలలో తమ నెట్‌వర్క్‌ను పెంచుకుంటున్నాయి. ఏసీలు, కూలర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్‌లు, ఇన్వర్టర్లకు డిమాండ్ బాగుందని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొన్నాయి. ఏడాది కిందటితో పోలిస్తే చిన్న పట్టణాల్లో సేల్స్, సర్వీస్ జాబ్ రోల్స్‌కు డిమాండ్ 25 శాతం నుంచి 30 శాతం పెరిగింది’ అని టీమ్‌లీజ్ వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణియన్ అన్నారు. ఇదే టైమ్‌లో మెట్రో సిటీల్లో వర్కర్ల డిమాండ్ 15–20 శాతం పెరిగిందని పేర్కొన్నారు. కన్జ్యూమర్ డ్యూరబుల్ ఇండస్ట్రీలో వర్కర్ల డిమాండ్ 25 శాతం (ఏడాది ప్రాతిపదికన) పెరిగిందని మ్యాన్‌పవర్ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వివరించారు. మెట్రో సిటీలతో పోలిస్తే చిన్న టౌన్‌లలో ఈ డిమాండ్ కనీసం 15 శాతం ఎక్కువ ఉందని అన్నారు. సప్లయ్ చెయిన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మెరుగవ్వడంతో పెద్ద కంపెనీలు చిన్న టౌన్‌లకు విస్తరించాలని ప్లాన్ చేస్తున్నాయన్నారు. ఇందుకోసం ఉద్యోగులు అవసరమవుతారని పేర్కొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి అత్యవసర మందుల ధరలు పెరుగుదల..!



**న్యూఢిల్లీ :** ఇప్పటికే నిత్యావసరాల ధరలు పెరిగి కోలుకోలేకపోతోన్న సామాన్యులకు భారీ షాక్ తగలనుంది. ఏప్రిల్ 1 నుంచి పెయిన్ కిల్లర్లు, యాంటీబయోటిక్స్, యాంటీ ఇన్‌ఫెక్టివ్ వంటి అత్యవసరమైన మందుల ధరలు పెరగనున్నాయి. ఈ మేరకు నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ కింద ఉన్న మందుల ధరలను 0.0055 శాతం పెంచుతున్నట్లు ఎన్‌పిపిఎ వెల్లడించింది. హోల్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా ఈ రేట్లను పెంచుతున్నట్టు ఎన్‌పిపిఎ తెలిపింది. ఇప్పటికే అత్యవసర మందుల ధరలు గత ఏడాది 10 శాతం పెరిగిన సంగతి విదితమే. 2022, 2023లో నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ (ఎన్‌ఎల్‌ఈఎం) క్రింద ఔషధాల ధరలలో రికార్డు స్థాయిలో 12 శాతం నుంచి 10 శాతం పెరిగాయి. ఆ తర్వాత ఫార్మా పరిశ్రమకు ఇది స్వల్ప పెరుగుదల. సవరించిన ధరలు జాతీయ అవసరమైన ఔషధాల జాబితాలో చేర్చబడిన 800 కంటె ఎక్కువ మందులను కవర్ చేస్తాయి.

# యూఎస్‌ఎఫ్‌డీఏ తనిఖీల్లో మన అధికారులు

హైదరాబాద్: అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్‌ఎఫ్‌డీఏ) మనదేశంలో నిర్వహించే ఫార్మా కంపెనీల యూనిట్ల తనిఖీల్లో స్థానిక ఔషధ నియంత్రణ అధికార వర్గాలు పాలుపంచుకోనున్నాయి. ‘అబ్జర్వ్‌డ్ ఇన్‌స్పెక్షన్ ప్రోగ్రామ్’లో 4 రాష్ట్రాల ‘స్టేట్ డ్రగ్ కంట్రోల్ అథారిటీస్’కు భాగస్వామ్యం కల్పించాలని యూఎస్‌ఎఫ్‌డీఏ నిర్ణయించింది. ఈ విషయాన్ని డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డీసీజీఐ)కి, యూఎస్‌ఎఫ్‌డీఏ ఇండియా కంట్రీ డైరెక్టర్ సారా మాక్‌ముల్లెన్ వెల్లడించారు. ఇందులో తెలంగాణ, గుజరాత్, గోవా, కర్ణాటక రాష్ట్రాలున్నాయి. మనదేశంలో ఔషధ నియంత్రణ బాధ్యతలు నిర్వర్తించే సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ) భాగస్వామ్యంతో ఈ రాష్ట్రాలను ఎంపిక చేసినట్లు యూఎస్‌ఎఫ్‌డీఏ పేర్కొంది. దీని ప్రకారం ఫార్మా కంపెనీల్లో యూఎస్‌ఎఫ్‌డీఏ నిర్వహించే కొన్ని రకాల ఆడిట్లు, తనిఖీల్లో రాష్ట్రాలకు చెందిన ఔషధ నియంత్రణ అధికార్లు ‘అబ్జర్వర్లు’ గా పాల్గొనే అవకాశం లభిస్తుంది. దీనివల్ల తనిఖీ వ్యవహారాల్లో ఔషధ నియంత్రణ అధికార్లకు అవగాహన పెరిగి, ప్రమాణాలను పాటించే విషయంలో ఫార్మా కంపెనీలకు మార్గదర్శకత్వం వహించగలుగుతారని సంబంధిత వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. యూఎస్‌ఎఫ్‌డీఏ ఎంపిక చేసిన అధికార్లు మాత్రమే ఇప్పటిదాకా తనిఖీలకు వస్తున్నారు. ఇందులో ఎక్కువ మంది ఇతర దేశాలకు చెందిన వారు కాగా, మనదేశం నుంచి కొద్ది మందే ఉంటున్నారు. ఎఫ్‌డీఏ తనిఖీల తీరుపై ఫార్మా కంపెనీల నిర్వాహకులకు పూర్తిస్థాయిలో అవగాహన లేనందున, తగిన విధంగా సన్నద్ధులవ్వడం లేదు. ఫలితంగా తనిఖీ బృందాలు ఫార్మా కంపెనీల యూనిట్లలో అభ్యంతరాలు గుర్తించి హెచ్చరిక లేఖలు, ఫారమ్– 483 జారీ చేస్తున్నాయి. దీనివల్ల ఆయా యూనిట్లలో మందుల ఉత్పత్తి నిలిచిపోతోంది. అమెరికాకు సంబంధిత మందులను



కొంతకాలం ఎగుమతి చేయలేక పోతున్నాయి. తనిఖీల్లో వెలుగుచూసిన అభ్యంతరాలను సవరించి.. ఆ విషయాన్ని యూఎస్‌ఎఫ్‌డీఏకు నివేదించి, మళ్లీ వారి తుది అనుమతి సంపాదించేందుకు వ్యయ ప్రయాసలు తప్పడం లేదు.

# ఎఫ్‌పీఐల భారీ పెట్టుబడులు..!



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయంగా సవాళ్లతో కూడుకున్న పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక మూలాలు పటిష్ఠంగా ఉన్న నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) మళ్లీ ఇటువైపు చూస్తున్నారు. డిపాజిటరీల డేటా ప్రకారం 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఈక్విటీల్లో ఏకంగా రూ. 2 లక్షల కోట్ల పైగా ఇన్వెస్ట్ చేశారు. డెట్ మార్కెట్లో రూ. 1.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టారు. మొత్తం మీద భారత క్యాపిటల్ మార్కెట్లో రూ. 3.4 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈక్విటీల నుంచి ఎఫ్‌పీఐలు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. 2020–21లో ఏకంగా రూ. 2.74 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేసిన ఎఫ్‌పీఐలు ఆ మరుసటి సంవత్సరం రూ. 1.4 లక్షల కోట్లు, ఆ తర్వాత 2022–23లో రూ. 37,632 కోట్లు వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో 2023–24లో భారీగా ఇన్వెస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొత్త ఆర్థిక సంవత్సరంపై కూడా అంచనాలు కాస్త సానుకూలంగానే ఉన్నాయని భారత్‌లో మజార్స్ సంస్థ మేనేజింగ్ పార్ట్‌నర్ భరత్ ధావన్ తెలిపారు. పురోగామి పాలసీ సంస్కరణలు, ఆర్థిక స్థిరత్వం, ఆకర్షణీయమైన పెట్టుబడి మార్గాల కారణంగా దేశంలోని ఎఫ్‌పీఐల ప్రవాహం స్థిరంగా కొనసాగవచ్చని పేర్కొన్నారు. అయితే, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అంశాల కారణంగా మధ్యమధ్యలో ఒడిదుడుకులు ఉండవచ్చన్నారు. డెట్ మార్కెట్లో రూ. 1.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టారు. మొత్తం మీద భారత క్యాపిటల్ మార్కెట్లో రూ. 3.4 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఈక్విటీల నుంచి ఎఫ్‌పీఐలు పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు.

## కూలర్ కొనాలనుకునే వారికి గుడ్ న్యూస్.. బెస్ట్ బ్రాండ్లపై టాప్ డీల్స్.. మిస్ కాకండి



ప్రజలందరూ చల్ల గాలిని అందించే ఏసీలు, కూలర్ల వైపు చూస్తున్నారు. సాధారణంగా ఏసీల ధరలు ఎక్కువగా ఉంటాయి. కానీ కూలర్లు మాత్రం దిగువ మధ్య తరగతికి సైతం అందుబాటులో ఉంటాయి. పైగా ప్రముఖ ఈ?–కామర్స్ ప్లాట్‌ఫారం అమెజాన్‌లో భారీ డిస్కౌంట్స్ ఉన్నాయి. దాదాపు 45 శాతం తగ్గింపు ధరలో వీటిని అందజేస్తుంది అమెజాన్. ఈ నేపథ్యంలో టాప్ బడ్జెట్ ఫ్రెండ్లీ.. అధిక పనితీరు కలిగిన కూలర్లను మీకు అందిస్తున్నాం. వేసవి కాలం వచ్చేసింది. ఎండలు క్రమేపీ ముదురుతున్నాయి. ఇప్పటి వరకూ చల్లగా ఉన్న వాతావరణం మారింది. ఉక్కబోతతో ఇబ్బందులు పెరుగుతున్నాయి. ప్రజలందరూ చల్ల గాలిని అందించే ఏసీలు, కూలర్ల వైపు చూస్తున్నారు. సాధారణంగా ఏసీల ధరలు ఎక్కువగా ఉంటాయి. కానీ కూలర్లు మాత్రం దిగువ మధ్య తరగతికి సైతం అందుబాటులో ఉంటాయి. పైగా ప్రముఖ ఈ?–కామర్స్ ప్లాట్‌ఫారం అమెజాన్‌లో భారీ డిస్కౌంట్స్ ఉన్నాయి. దాదాపు 45 శాతం తగ్గింపు ధరలో వీటిని అందజేస్తుంది అమెజాన్. ఈ నేపథ్యంలో టాప్ బడ్జెట్ ఫ్రెండ్లీ.. అధిక పనితీరు కలిగిన కూలర్లను మీకు అందిస్తున్నాం. ఓ లుక్కేయండి. అన్ని రకాల కూలర్లు.. మీ ఆఫీసులో ఉపయోగించుకోవడానికి టవర్ కూలర్, మీ లివింగ్ రూమ్‌కి పవర్ ఫుల్ డిజర్ట్ కూలర్, మీ బెడ్‌రూమ్‌కి పోర్టబుల్ కూలర్ ఇలా ఏదీ కావాలన్నా అమెజాన్ లో దొరుకుతుంది. ఆ కూలర్ల వివరాలు, ధరలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం.

## 2023–24 భళా.. ఈ ఆర్థిక సంవత్సరం దుమ్మురేపిన దేశీయ స్టాక్ మార్కెట్లు

### లక్షల కోట్లలో పుంజుకున్న మదుపరుల సంపద



**ముంబై :** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ ఆర్థిక సంవత్సరం (2023–24) దుమ్మురేపాయి. బుల్స్‌ర్రో సూచీలు సరికొత్త శిఖరాలను అధిరోహించగా, మదుపరుల సంపద లక్షల కోట్ల రూపాయల్లో ఎగబాకింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ట్రేడింగ్‌కు చివరిరోజైన గురువారం కూడా మార్కెట్లు పరుగులు పెట్టాయి. దీంతో ఘనంగా వీడ్కోలు పలికినట్టైంది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 655.04 పాయింట్లు లేదా 0.90 శాతం పెరిగి 73,651.35 వద్ద నిలిచింది. ఒకానొక దశలో 1,194 పాయింట్లు పెరగడం విశేషం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 203.25 పాయింట్లు లేదా 0.92 శాతం ఎగిసి 22,326.90 వద్ద స్థిరపడింది. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 819.41 పాయింట్లు లేదా 1.12 శాతం, నిఫ్టీ 230.15 పాయింట్లు లేదా 1.04 శాతం అందిపుచ్చుకున్నాయి. మదుపరులలో కొనుగోళ్ల ఉత్సాహం తొణికిసలాడింది. పవర్, క్యాపిటల్ గూడ్స్, యుటిలిటీస్, ఆటో, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్స్, కమాడిటీస్, టెలీకమ్యూనికేషన్స్, మెటల్ షేర్లు ఆకట్టుకోవడంతో వరుసగా రెండోరోజూ సూచీలు లాభాల్లోనే ముగిశాయి. గ్లోబల్ స్టాక్ మార్కెట్లలో బుల్లిష్ ట్రెండ్ కూడా కలిసొచ్చినట్టు మార్కెట్ నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక సెన్సెక్స్ షేర్లలో బజాజ్ ఫిన్‌సర్వ్ దాదాపు 4 శాతం లాభపడింది. నెస్లే, ఎస్బీఐ, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, ఎల్అండ్‌టీ, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లూ పుంజుకున్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.33 శాతం ఎగిశాయి. ఆసియా మార్కెట్లలో చైనా, హాంకాంగ్ లాభాల్లో ఉంటే, జపాన్, దక్షిణ కొరియా నష్టపోయాయి. బీఎస్ఈ సంస్థల్లో పెట్టుబడులు పెట్టిన మదుపరుల సంపద ఈ ఆర్థిక సంవత్సరం రూ.1,28,77,203.77 కోట్లు ఎగిసి రూ.3,86,97,099.77 కోట్లను చేరింది. గత ఆర్థిక సంవత్సరం (2022–23) రూ. 5,86,605.38 కోట్లే పెరిగింది.

గరుడ వార్త


# రుణమాఫీ అయితే కాంగ్రెస్‌కు ఓటు వేయండి... లేకపోతే మాకు వేయండి: కెటిఆర్



హైదరాబాద్: బిఆర్ఎస్ కార్యకర్తలు ఉత్సహం చూస్తే ఎందుకు ఓడిపోయామో అర్థం కావడంలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. నల్లగొండలో జరిగిన సభలో కెటిఆర్ మాట్లాడారు. మనది పదేళ్ల నిజం అని, కాంగ్రెస్‌ది వంద రోజుల అబద్ధమని మండిపడ్డారు. రైతులకు 24 గంటలు రైతులకు కరెంటు, చివరి ఆయకట్టుకు నీళ్లిచ్చిన నాయకుడు కెసిఆర్ అని ప్రశసించారు. నల్లగొండలో ఫ్లోరైడ్‌ని పెంచిందే కాంగ్రెస్ అని, ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టింది కెసిఆర్ కాదా? అని ప్రజలను కెటిఆర్ అడిగారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి గురుకుల పాఠశాలలు పెట్టిందని, ఇవన్నీ ప్రజలకు చెప్పడంతో మన విఫలమయ్యామని, తప్పు ప్రజలది కాదని, మనదేనని, కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలు విని ప్రజలు మోసపోయారన్నారు. ఇవాళ ప్రజలు, రైతులు బాధ పడుతుంటే చూడలేకపోత్నున్నామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 1,60,283 ఉద్యోగాలు ఇచ్చామని కెటిఆర్ స్పష్టం చేశారు. ఆ విషయాన్ని విద్యార్థులు, నిరుద్యోగులకు చెప్పడంలో తాము విఫలమయ్యామన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు భర్తీ చేసింది బిఆర్ఎస్సేనని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 వేల ఉద్యోగాలు ఇచ్చామంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని, నోటిఫికేషన్ లేకుండా ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. వంద రోజుల్లోనే మోసపోయామని ప్రజలు గ్రహించారని, రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇంకా ఎందుకు చేయలేదని కెటిఆర్ ప్రశ్నించారు. రుణమాఫీ జరిగి ఉంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సూచించారు. రుణమాఫీ రాక మోసపోయుంటే బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం తమకు లేదని, నల్లగొండ, ఖమ్మం నేతలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తారని ఎద్దేవా చేశారు. ఏక్‌నాథ్ శిండేలు కాంగ్రెస్‌లో ఉన్నారన్నారు. నల్లగొండ జిల్లాలో ఆదివారం కెసిఆర్‌కు ప్రజలు అద్భుత స్వాగతం పలికారని, ఆ అభిమానం చూస్తుంటే ఆశ్చర్యం కలిగిందని, నల్లగొండ జిల్లాలో ఎలా ఓడిపోయామో అర్థం కాలేదని, డిసెంబర్ 3న భిన్నంగా ఫలితాలు వచ్చాయని, మొన్న జరిగిన పొరపాటు మళ్లీ జరగకుండా చూసుకుందామన్నారు.

# నేను గోవా ఎన్నికల ప్రచారంలో లేను: కైలాశ్ గహ్లోత్



న్యూఢిల్లీ: ఆప్ మంత్రి కైలాశ్ గహ్లోత్ ఈడీ విచారణ తర్వాత తొలిసారి మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "నన్ను అడిగిన ప్రష్నలకు సమాధానం ఇచ్చాను. ప్రభుత్వం సివిల్ లేన్స్‌లో నాకు బంగ్లాను కేటాయించింది. కానీ నేను వసంత్‌కుంజ్ లోని ఇంట్లోనే ఉంటున్నాను. నా పిల్లలు అక్కడికి రావడానికి ఇష్టపడడం లేదు. దీంతో ఆ బంగ్లా లో విజయ్ నాయర్ ఉంటున్నాడు. ఈడీ ఎలాంటి క్రాస్ క్వశ్చన్స్ అడగలేదు. నాకు జారీ అయిన రెండు సమన్లకే స్పందించి విచారణకు హాజరయ్యాను. మరికొంత సమయం కోరాను. ఇక గోవా ఎన్నికల ప్రచారంలో నేను పాల్గొనలేదు. అక్కడ ఏం జరిగిందో నాకు తెలియదు' అని పేర్కొన్నారు. మంత్రి కైలాశ్ గహ్లోత్‌కు ఈడీ శనివారం నోటీసులిచ్చింది. విచారణ నిమిత్తం అదే రోజు దర్యాప్తు సంస్థ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. దీంతో ఆయన ఈడీ కార్యాలయానికి వెళ్లారు. కేసుకు సంబంధించి మంత్రిని ప్రశ్నించిన ఈడీ అధికారులు, ఆయన వాంగ్మూలాన్ని రికార్డ్ చేశారు. గహ్లోత్ ప్రస్తుతం కేజ్రీవాల్ కేబినెట్‌లో హెూం రవాణా న్యాయశాఖ మంత్రిగా ఉన్నారు. మద్యం విధానంపై ముసాయిదాను తయారు చేసే సమయంలో అప్పటి ఆప్ కమ్యూనికేషన్ ఇన్‌ఛార్జి విజయ్ నాయర్, గహ్లోత్ అధికారిక నివాసాన్ని వినియోగించుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

# సీఎంగా ఉండాలా..? వద్దా..?

## వరుణలో 60 వేల మెజార్టీ ఇవ్వండి

బెంగళూర్: కర్ణాటక సీఎం సిద్దరామయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం మార్పు ప్రచారం వేళ ఓటర్లను రిక్వెస్ట్ చేశారు. చేతుల జోడించి మరి ఓట్లు అడిగారు. చామరాజనగర్ లోక్ సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిద్దరామయ్య కోరారు. సిద్దరామయ్య వరుణ అసెంబ్లీ నియోజకవర్గం చామరాజనగర్ పరిధిలో ఉంటుంది. 2019 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ధ్రువ నారాయణ చామరాజనగర్ నుంచి కేవలం 1817 ఓట్లతో ఓడిపోయారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను 48 వేల ఓట్లతో విజయం సాధించానని సిద్దరామయ్య గుర్తుచేశారు. ఈ సారి లోక్ సభ ఎన్నికల్లో మంత్రి మహాదేవప్ప కుమారుడు సునీల్ బోస్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్నారు. సునీల్‌ను 60 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సిద్దరామయ్య కోరారు.

**వేడుకోలు వెనక..?**

సిద్దరామయ్య నియోజకవర్గంలో అభ్యర్థి ఓడిపోతే ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. సొంత నియోజకవర్గంలో అభ్యర్థిని గెలిపించుకోలేక పోయావనే అపప్రద మూట గట్టుకుంటారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పు తప్పదని గుసగుసలు వినిపిస్తున్నాయి. పక్కలో బల్లెంలా డీకే శివకుమార్ కాచుకొని కూర్చొన్నాడు. లోక్ సభ ఎన్నికల్లో ఓడిపోతే దానిని అనుకూలంగా మార్చుకుంటారని సిద్దరామయ్య లోలోన భయ పడుతున్నారు. చేతులెత్తి అభ్యర్థిస్తున్నా.. సునీల్ బోస్‌కు 60 వేల ఓట్ల మెజార్టీ ఇవ్వాలని విన్నవించారు.

**కారణమిదేనా..?**

కర్ణాటక డిప్యూటీ చీఫ్ మినిస్టర్, కేపీసీసీ చీఫ్ డీకే శివకుమార్ సీఎం పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. సమయం దొరికితే చాలు ముఖ్యమంత్రి పదవి గురించి మాట్లాడుతున్నారు. ఇటీవల మాండ్యలో డీకే శివకుమార్ మాట్లాడుతూ.. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఎందుకు మద్దతు ఇచ్చారో అందరికీ తెలుసు. తన మనసులో ముఖ్యమంత్రి పదవి ఉంది.. మీరు ఇచ్చిన తీర్పు ఎప్పటికీ తప్పుగా మారదు. లోక్ సభ ఎన్నికల తర్వాత లేదంటే రెండున్నరేళ తర్వాత ముఖ్యమంత్రి మార్పు ఖాయం అనే వార్తలు వస్తున్నాయి. డీకే కామెంట్లతో అది నిజం అయ్యేలా అనిపిస్తోందని విశ్లేషణలు వస్తున్నాయి.




**సిద్దరామయ్య క్లారిటీ**

వరుణ ప్రజలతో సిద్దరామయ్య మనసు విప్పి మాట్లాడారు. 'మీకు నేను ఎవరో తెలుసు. మంత్రి మహాదేవప్ప చాలా బాగా తెలుసు. వరుణ అసెంబ్లీ నుంచి గతంలో తన కుమారుడు యతీంద్ర ప్రాతినిధ్యం వహించాడు. మేమందరం తెలిసినందున సునీల్ బోస్‌కు కనీసం 60 వేల ఓట్ల మెజార్టీ రావాల్సి ఉంది. అలా జరిగితే తనకు సంతోషంగా ఉంటుంది. ఆ తర్వాత తనను టచ్ చేసే ధైర్యం ఎవరు చేయరు. నేను ముఖ్యమంత్రిగా ఉండాలా..? వద్దా..? చేతులెత్తి నమస్కరిస్తున్నా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి గట్టి మెజార్టీ ఇవ్వండి. గెలిచిన తర్వాత వచ్చి మళ్లీ మిమ్మల్ని కలుస్తాను అని' సిద్దరామయ్య కోరారు.

# ఆ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ అగ్నిగుండం అవుతుంది: హరీశ్ రావు



వరంగల్: ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై గతంలో ఎంఎల్ఎ కడియం శ్రీహరి ఎన్నో విమర్శలు చేశారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్ రావు తెలిపారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో హరీశ్ రావు ప్రసంగించారు. విమర్శలు చేసిన రేవంత్‌రెడ్డితోనే కడియం శ్రీహరి కండువా కప్పించుకున్నారని, ఇంతగా దిగజారడం అవసరమా అని కడియంకు చురకలంటించారు. కాంగ్రెస్‌లో గ్రూపులు ఎక్కువ అని కడియం శ్రీహరే అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం లేకపోయినంత మాత్రానా అధైర్య పడాల్సిన అవసరం లేదని, వరంగల్ జిల్లా ఉద్యమాల జిల్లా అని, ఇక్కడి కార్యకర్తలు భయపడరని, ఒక్క వరంగల్ జిల్లాకు కెసిఆర్ ప్రభుత్వం ఐదు మెడికల్ కాలేజీలు ఇచ్చిందన్నారు. కాకతీయ తోరణాన్ని తీసేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని, కాకతీయ తోరణాన్ని ముట్టుకుంటే వరంగల్ జిల్లా అగ్నిగుండం అవుతుందని హరీశ్ రావు హెచ్చరించారు. ఉద్దర మాటలు తప్పితే కాంగ్రెస్ ఉద్ధరించిందేమీ లేదని, వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారని, ఇప్పటి వరకు ఏం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.

# మహబూబ్ నగర్ ఎంఎల్ సి ఓట్ల లెక్కింపు వాయిదా



మహబూబ్ నగర్: ఉమ్మడి మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎంఎల్ సి ఓట్ల లెక్కింపు వాయిదా పడింది. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మంగళవారం జరగాల్సిన ఓట్ల లెక్కింపు ప్రక్రియను జూన్ 2వ తేదీకి వాయిదా వేయాలని ఈసి ఆదేశాలు జారీ చేసింది. గత గురువారం ఈ స్థానానికి ఉప ఎన్నిక పోలింగ్ జరిగింది. ఉమ్మడి జిల్లా పరిధిలో 10 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా పురపాలక సంఘాల కౌన్సిలర్లు, ఎంపిటిసి, జడ్పిటిసి, ఎక్స్ అఫీషియో సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.


ఓటింగ్ జరిగాక తర్వాత బ్యాలెట్ బాక్సులను మహబూబ్ నగర్ బాలుర జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి ఎంఎల్ఏగా గెలుపొందారు. ఆయన తన ఎంఎల్ సి పదవికి రాజీనామా చేయడంతో ఉపఎన్నిక తప్పనిసరయింది. మన్నె జీవన్ రెడ్డి(కాంగ్రెస్), నవీన్ కుమార్ రెడ్డి(భారాస), సుదర్శన్ గౌడ్(స్వతంత్ర అభ్యర్థి) పోటీపడ్డారు.

# జనసేనలో చేరిన మండలి బుద్ధ ప్రసాద్, నిమ్మక జయకృష్ణ




**పిఠాపురం :** మాజీ ఉపసభాపతి, టీడీపీ సీనియర్ నేత మండలి బుద్ధప్రసాద్, పాలకొండ నియోజక వర్గానికి చెందిన నిమ్మక జయకృష్ణ లు నేడు జనసేన పార్టీలో చేరారు. పిఠాపురంలోని జనసేన కార్యాలయంలో నేడు వారిద్దరిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి మాట్లాడుతూ.. అవనిగడ్డలో తనను నిలబడాలని పవన్ కోరారని తెలిపారు. చంద్రబాబు కూడా దీనికి మద్దతు ఇచ్చారన్నారు. తనకు టికెట్ ఖాయం అయిందని.. ఈరోజు అధికారికంగా తన పేరు ప్రకటిస్తారని వెల్లడించారు. ఐదేళ్లుగా ఏపీలో జరగని అరాచకం లేదని అన్నారు. వేలకోట్ల దోపిడీ జరిగిందని ఆరోపించారు. తెలుగు భాష అభివృద్ధికు తాము చేసిన కృషిని ఎన్నోసార్లు మెచ్చుకున్నారని తెలిపారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరఫున అవనిగడ్డ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలని మండలి బుద్ధప్రసాద్ భావించారు. అయితే టీడీపీ – బీజేపీ పొత్తులో భాగంగా అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ జనసేనకు కేటాయించారు. దీంతో మండలి బుద్ధ ప్రసాద్ టీడీపీకి గుడ్‌బై చెప్పేసి జనసేన పార్టీలో చేరారు. అలాగే పాలకొండలోనూ జనసేన పోటీ చేయనున్నది.. అయితే అక్కడ కూడా అభ్యర్థుల కొరత ఉండటంతో టిడిపి నేత నిమ్మల జయకృష్ణను నేడు జనసేనలో చేర్చుకున్నారు.. జయకృష్ణ పాలకొండ నుంచి జనసేన అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

# ఏక్ నాథ్ షిండేలు కాంగ్రెస్ లోనే ఉన్నారు: కెటిఆర్



నల్గొండ: అసెంబ్లీలో జరిగిన పొరపాటు మరోసారి జరగకుండా జాగ్రత్త పడాలని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. నల్గొండ లోక్ సభ నియోజకవర్గ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారని, అయితే ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా ఇచ్చారని కెటిఆర్ ప్రశ్నించారు. 'కాంగ్రెస్ మాటల గారడీకి మోసపోయామని వంద రోజుల్లోనే ప్రజలు గ్రహించారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఇంకా ఎందుకు చేయలేదు? రుణమాఫీ జరిగితేనే కాంగ్రెస్ కు ఓటేయండి.

# 3 పుస్తకాలు చదువుకునేందుకు కేజ్రీవాల్ దరఖాస్తు





న్యూఢిల్లీ: మద్యం పాలసీ కేసులో నేడు ఢిల్లీ కోర్టు సీఎం కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15వ తేదీ వరకు జుడిషియల్ కస్టడీకి పంపింది. స్పెషల్ జడ్జి కావేరి బవేజా .. రౌజ్ అవెన్యూ కోర్టులో ఆ ఆదేశాలు ఇచ్చారు. అయితే నేడు అరవింద్ కేజ్రీవాల్ న్యాయవాదులు కోర్టులో ప్రత్యేక అప్లికేషన్ దాఖలు చేశారు. మూడు పుస్తకాలు చదువుకునేందుకు కేజ్రీవాల్‌కు అనుమతి ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. భగవద్గీత, రామాయణం, ప్రైమ్ మినిస్టర్స్ డిసైడ్ అన్న పుస్తకాలు కేజ్రీవాల్ చదువుకుంటారని ఆయన తరపున న్యాయవాదులు కోర్టులో తెలిపారు. ప్రస్తుతం జుడిషియల్ రిమాండ్‌కు వెళ్లిన కేజ్రీవాల్ మరో 15 రోజుల పాటు జైల్లోనే ఉండనున్నారు. ఆ సమయంలో బహుశా ఆయన ఈ పుస్తకాలు చదువుతారో ఏమో అన్న డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. మద్యం పాలసీ కేసుతో లింకున్న మనీల్యాండరింగ్ కేసులో కేజ్రీవాల్ ప్రధాన నిందితుడు అని ఈడీ ఆరోపిస్తున్నది.

# వైసిపిలో మరో వికెట్ డౌన్

## చంద్రబాబుతో జంగా భేటి..

**మాచర్ల :** ఏపీలో అధికార పార్టీ నుంచి వలసలు కంటిన్యూ అవుతున్నాయి. రోజుకో నేత కూటమిలోకి వెళ్లిపోతున్నారు. ఇప్పటికే చాలామంది వెళ్లిపోయారు... పోతున్నారు కూడా. ఈ జాబితాలోకి ఆ పార్టీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా చేరిపోయారు. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు తో ఆయన భేటీ అయ్యారు. పల్నాడుకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఆయన కొడుకు కోటయ్య టీడీపీ అధినేత చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆ పార్టీలో తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. అక్కడ ఉండలేనని, టీడీపీలో చేరేందుకు సిద్ధమేనని సంకేతాలు ఇచ్చారు. జంగా వెంట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఉన్నారు. రేపే మాపో గురజాలలో జరగనున్న ఎన్నికల శంఖారావం సభ వేదికగా అనుచరులతో కలిసి జంగా కృష్ణమూర్తి టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇక అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సోమవారం రాజీనామా చేశారు.



Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com